teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151
# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## గత ప్రభుత్వ ఉత్తర్వులను ఉపసంహరించుకున్న కాంగ్రెస్ సర్కార్

విద్యుత్ శాఖలో నియామకాలపై సర్కార్ కీలక నిర్ణయం

.. వివరాలు 2లో



ములుగు | సంపుటి : 02 | సంచిక : 340 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 24 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## టెట్ దరఖాస్తు ఫీజులను భారీగా పెంచిన రేవంత్ సర్కార్

గతంలో రూ.300 ఉండగా..

రూ. 2వేలుకు పెంచుతూ నిర్ణయం

పెంచిన ఫీజుపై రాష్ట్ర డీఈడీ, బీఈడీ అభ్యర్థుల సంఘం విమర్శలు

టెట్ అభ్యర్థులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద షాకిచ్చింది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తు ఫీజులను భారీగా పెంచింది. టెట్ కు సంబంధించి గతంలో ఒక పేపర్కు రూ.200 ఫీజు ఉండగా దాన్ని రూ.1000కి పెంచింది. ఇక రెండు పేపర్లు రాసే అభ్యర్థులకు గూబ గుయ్యిమనిపించింది. గతంలో రూ.300 గా ఉన్న ఫీజును ఏకంగా రూ.2,000కు పెంచేసింది. ఈ మేరకు టెట్ కు సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్ ను మార్చి 22న విడుదల చేసింది. ఇందులో టెట్ ఫీజుల వివరాలు, అర్హతలు, తదితర అంశాలను వెల్లడించింది.

తెలంగాణ బ్యూరో, మార్చి 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ‘ కాగా కాంగ్రెస్ అధికారంలో వస్తే పరీక్ష ఫీజులు ఉండవు అని చెప్పి, ఇప్పుడు దేశంలోనే అత్యధికంగా ఒక్కో పేపర్కు రూ.1000 వసూలు చేయటం దారుణమని రాష్ట్ర డీఈడీ, బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రామ్మోహన్రెడ్డి విమర్శించారు. ఇది 4 లక్షల మంది అభ్యర్థులను మోసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు తగ్గించాలని, లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. టెట్ పరీక్షలను ఆన్లైన్

మిగతా 2 లో

# సాధారణ నేరస్తులపైనా పీడీ యాక్ట్లు..?

## రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు విభాగంపై “సుప్రీం” కోర్టు సీరియస్

### ఇష్టమచ్చినట్లు ప్రయోగించొద్దని తెలంగాణ పోలీసులకు వార్నింగ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై మరియు తెలంగాణ రాష్ట్ర పోలీసులు విభాగం పై దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి ప్రధాన కారణం పోలీసులు ఇష్టమొచ్చినట్లి పీడీ యాక్ట్ ని ప్రయోగించడమే..

తెలంగాణ బ్యూరో, మార్చి 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు విభాగంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా సాధారణ నేరస్తులపైనా పీడీ (ప్రివెంటివ్ డిటెన్షన్) యాక్ట్ను ప్రయోగిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. చైన్ స్నాచింగ్కు పాల్పడిన నేరస్తుడిని కూడా ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ)లో ఉంచిన ఓ కేసును విచారిస్తుండగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. బుర్రను ఉపయోగించి ఆలోచించకుండా ఎవరిపై పడితే వారిపై ఎడాపెడా పీడీ యాక్ట్ను ప్రయోగించొద్దని

మిగతా 2 లో






## గొర్రెల పంపిణీ స్కీం స్కామ్ లో మొదటి రోజు ఏసీబి విచారణ

కాంట్రాక్టర్ మొయిదుద్దీన్కి గల సంబంధాలపై ఆరా

ఇద్దరు రూ.2.10 కోట్ల నిధులను కొట్టేశారని గుర్తించిన ఏసీబీ

.. వివరాలు 2లో



## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను బర్తరఫ్ చేయాలి

పొన్నం ఓ అవేశం స్టార్ అంటూ ఎద్దేవా

ఆర్డీవోపై చర్యలు తీసుకుంటే.. మంత్రి పై కూడా చర్యలు తీసుకోవాలి : పాడి కౌశిక్

.. వివరాలు 2లో




## ఏప్రిల్ 01న పాఠశాలల్లో ప్రారంభం కానున్న కొత్త సెషన్

*3 నుండి 6 తరగతుల పాఠ్యపుస్తకాలలో మార్పులు*

ప్రకటన విడుదల చేసిన సిబిఎస్ఈ అధికారులు

ఏప్రిల్ 01 నుండి దేశంలోని పాఠశాలల్లో కొత్త సెషన్ ప్రారంభం కానుంది. దీనికి ముందు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) సిలబస్కు సంబంధించి పెద్ద అప్ డేట్ చెప్పింది. 2024-25 కొత్త సెషన్లో 3 నుండి 6 తరగతుల సిలబస్, పాఠ్యపుస్తకాలలో మార్పులు చేసినట్లు సిబిఎస్ఈ అధికారులు శనివారం తెలిపారు.

తీన్మార్ న్యూస్ డెస్క్, మార్చి 23 (తీన్మార్ న్యూస్): ఇతర తరగతుల సిలబస్లో ఎలాంటి మార్పు లేదు. మిగిలిన తరగతులలో అధ్యయనాలు పాత సిలబస్ ఉంటుంది. NCERT నుండి వచ్చిన నివేదిక

మిగతా 2 లో

## లిక్కర్ పేరుతో దోచుకున్న వాళ్ళను అరెస్ట్ చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుంది


ఢిల్లీ లిక్కర్ స్కాంకి మీ కుటుంబానికి సంబంధం లేదని చెప్తారా..

కేసీఆర్ ను నిలదీసిన కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి

బీరు, బ్రాందీ వ్యాపారాలు చేసి ప్రజల ధనాన్ని దోచుకున్న వాళ్లను అరెస్ట్ చేస్తే అది కక్ష సాధింపు ఎలా అవుతుందో కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి నిలదీశారు. శనివారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దర్యాప్తు సంస్థల నోటీసులకు ఆన్సర్ ఇవ్వకుండా కేజ్రీవాల్ తప్పించుకొని తిరిగారని దుయ్యబట్టారు.

నాంపల్లి, మార్చి 23 (తీన్మార్ న్యూస్): కేజ్రీవాల్ దీని మీద డొంక తిరుగులు తిరుగుతూ సానుభూతి పొందే ప్రయత్నం చేశారు. ఈ కుంభకోణంలో ఆరోపణలు కాదు సాక్ష్యాలు ఉన్నాయి. కేసీఆర్ కుటుంబానికి ఢిల్లీ లిక్కర్ స్కాంకి సంబంధం లేదని కేసీఆర్ చెప్తారా.. ఆప్ నేతలకు ఢిల్లీ స్కాంకి ఆప్ నేతలకు

మిగతా 2 లో



## అక్రమంగా కేసు పెట్టారు

ఈడీ అరెస్ట్, విచారణపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం

కుట్రపూరితంగా లిక్కర్ స్కాంలో ఇరికిస్తున్నారంటూ మండిపాటు

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కూతురు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గత కొద్దిరోజుల క్రితం ఈడీ అరెస్ట్ చేసింది తెలిసిందే.. కాగా శనివారం ఈడీ అరెస్ట్, విచారణపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ కవిత. తనపై అక్రమంగా కేసు పెట్టారని ఆరోపించారు.



తెలంగాణ బ్యూరో, మార్చి 23 (తీన్మార్ న్యూస్): కుట్రపూరితంగా లిక్కర్ స్కాంలో ఇరికిస్తున్నారని మండిపడ్డారు. విచారణలో ఏడాది క్రితం అడిగిన ప్రశ్నలనే ఇప్పుడు అడుగుతున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇన్ని అరెస్టులు చేయడం సరికాదన్నారు. దీనిపై న్యాయస్థానంలో పోరాడుతామన్నారు

మిగతా 2 లో

## రేవంత్రెడ్డిపై ధ్వజమెత్తిన కాంగ్రెస్ నేత హనుమంతరావు

బీఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి నీస్థాయిని తగ్గించుకుంటున్నావ్

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నేతలకు అన్యాయం చేయొద్దని వాఖ్యలు



.. వివరాలు 2లో

## ఈడీ కస్టడీ అక్రమం అంటూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్

తన పిటిషన్ పై అత్యవసర విచారణ చేపట్టాలని కోరిన ఢిల్లీ సీఎం



.. వివరాలు 2లో

## సాధారణ నేరస్తులపైనా పీడీ యాక్ట్‌లు.?

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ పోలీసులకు వార్నింగ్ ఇచ్చింది. సుప్రీంకోర్టు ఇస్తున్న ఆదేశాలను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని ధర్మాసనం ఆశాభావం వ్యక్తం చేసింది. చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తిపై పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించగా దాని నుంచి విముక్తి కల్పించాలని అతడు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. అయితే అందుకు హైకోర్టు నో చెప్పింది. పీడీ యాక్ట్‌ను ప్రయోగించడం సబబే అంటూ కింది కోర్టు ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. దీంతో సదరు వ్యక్తి సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. అతడి పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను కొట్టేసింది. సదరు వ్యక్తిపై ప్రయోగించిన పీడీ యాక్ట్ ఆర్డర్‌ను రద్దు చేసింది. చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఆ వ్యక్తి వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగనప్పుడు అతడిపై పీడీ యాక్ట్‌ను ప్రయోగించడంలో అర్థం లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

## గొర్రెల పంపిణీ స్కీం స్కామ్ లో మొదటి రోజు ఏసీబి విచారణ

హైదరాబాద్, మార్చి 23 (తీన్మార్ న్యూస్): గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్ కేసులో జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను అవినీతి నిరోధక శాఖ అధికారులు మొదటి రోజు కస్టడీలో విచారించారు. ఉదయం 11 గంటల నుంచి బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయంలో ఈ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అంజిలప్పకు, కాంట్రాక్టర్ మోయిదుద్దీన్‌కి గల సంబంధాలపై ఆరా తీశారు. వీళ్లిద్దరు కలిసి ఏకంగా రూ.2.10 కోట్ల నిధులను కొట్టేశారని ఏసీబీ గుర్తించింది. గొర్రెల పంపిణీ స్కీమ్‌లో విడుదలైన నిధులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో అంజిలప్ప ఆస్తులపై కూడా విచారిస్తున్నారు. మొత్తం ఐదు రోజుల పాటు అంజిలప్పను ఏబీబీ విచారించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీ విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. సాయంత్రం 6 గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది. కాగా తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ శాఖలు, పథకాల్లో జరిగిన అవినీతిపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గొర్రెల పంపిణీ పథకంలోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. అంజిలప్ప, కృష్ణయ్య ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై నకిలీ పత్రాలు, బ్యాంక్ ఖాతాలు సృష్టించి సుమారు రూ. 2.10 కోట్ల ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించారు. ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టడంలో ఆ ఇద్దరు అధికారులు కీలక పాత్ర పోషించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అంతకుముందు కూడా పలువురు ప్రభుత్వ ఉద్యోగులను ఈ కేసులో భాగంగా అరెస్ట్ చేశారు.

## లిక్కర్ పేరుతో దోచుకున్న వాళ్ళను అరెస్ట్ చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుంది

**మొదటి పేజీ తరువాయి**

సంబంధం లేదని కేసీఆర్ చెప్పగలరా.. అంటూ కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో వందల కోట్లు చేతులు మారాయని నేను నిరుపిస్తా.. ఇది తప్పని కేసీఆర్ నిరుపిస్తారా.. దీనిపై చర్చకు ఎక్కడికైనా వచ్చేందుకు సిద్ధం, బీఆర్ఎస్ నేతలు కవిత అరెస్ట్‌కు, తెలంగాణకు సంబంధం పెడుతున్నారు. కేజ్రీవాల్ అరెస్ట్‌ను కాంగ్రెస్ కూడా తప్పు బడుతుంది. దీనిలో ఆశ్చర్యం ఏమీ లేదు. కాంగ్రెస్ అంటేనే స్కాంలు చేసే పార్టీ. కాంగ్రెస్ కేసీఆర్ ప్రభుత్వ అవినీతిని కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచే ప్రయత్నం చేస్తుంది అని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ అవినీతిపై రేవంత్ మాట్లాడారు. మేడిగడ్డ దర్యాప్తు ఏమైంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ సీబీఐ విచారణకు కేంద్రానికి లేఖరాసింది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా సీబీఐ దర్యాప్తు చేయలేమని వారు రీప్లే ఇచ్చారు. ఇప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు కదా?. మీకు దమ్ముంటే సీబీఐ దర్యాప్తు కు లేఖ రాయండి. మీరు లేఖ రాసిన రెండు గంటల్లో అనుమతి ఇప్పించే బాధ్యత నాది అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తిన కాంగ్రెస్ నేత హనుమంతరావు

హైదరాబాద్, మార్చి 23 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి నీస్థాయిని నీవు తగ్గించుకుంటున్నావ్ అంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంత రావు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన వీహెచ్ శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ని గెలిపించారు. అలాంటప్పుడు ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను పార్టీలోకి ఎలా తీసుకుంటారు, వారిని పార్టీలోకి తీసుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నేతలకు అన్యాయం చేయొద్దు. రేవంత్ రెడ్డి వెళ్లి బీఆర్ఎస్ నేతలను పార్టీలోకి ఆహ్వానించడం సరికాదు. ఆయన తన స్థాయిని తాను తగ్గించుకుంటున్నారంటూ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డిని తాను కలిసి ఇవన్నీ చెబుతామంటే తనకు సమయం ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ హయాంలో అక్రమంగా డబ్బులు సంపాదించి ఇప్పుడు మనం అధికారంలో ఉన్నామని చెప్పి వాళ్లు మన వైపు వస్తున్నారు. కాంగ్రెస్ కేడర్‌కు న్యాయం చేయకుండా మన వారిపై కేసులు పెట్టిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం సరికాదు. బీఆర్ఎస్ హయాంలో తాము ఎక్కడకు వెళ్లినా కేసులు పెట్టారు. ఎప్పుడూ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. వీటిని ఎత్తివేయాలి. రేవంత్ రెడ్డి ఒకవైపు కాకుండా రెండువైపుల వినాలి. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదని, ఎవరికీ అన్యాయం జరగవద్దనేది తన ఉద్దేశ్యమని వీహెచ్ అన్నారు.

## ఈడీ కస్టడీ అక్రమం అంటూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్

ఢిల్లీ, మార్చి 23 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ తనను అరెస్ట్ చేయడం, తనకు ఈడీ కస్టడీ విధింపు అక్రమం అంటూ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్ పై అత్యవసర ప్రాతిపదికన విచారణ చేపట్టాలని, తనను విడుదల చేయాలని కేజ్రీవాల్ కోరారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ అభియోగాలపై కేజ్రీవాల్ ను గురువారం నాడు ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. నిన్న ఆయను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చగా కోర్టు ఏడు రోజుల ఈడీ కస్టడీ విధించింది. అయితే (శనివారం) కేజ్రీవాల్ తరఫు న్యాయవాదులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ పిటిషన్ పై రేపు (ఆదివారం) హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రిమాండ్ ఆర్డర్ ను రద్దు చేయాలని విన్నవించారు. కేజ్రీవాల్ విడుదలకు అర్హత ఉన్న వ్యక్తి అని పిటిషన్ లో స్పష్టం చేశారు. ఈడీ అరెస్ట్ చేయకముందు కూడా కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అరెస్ట్ ను అడ్డుకోవాలని కోరారు. కానీ, కేజ్రీవాల్ అరెస్ట్ కు తాము మినహాయింపునివ్వలేమని ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఇప్పుడు, కేజ్రీవాల్ మరోసారి పిటిషన్ దాఖలు చేశారు.

# టెట్ దరఖాస్తు ఫీజులను భారీగా పెంచిన రేవంత్ సర్కార్

**మొదటి పేజీ తరువాయి**




ద్వారా కాకుండా ఆఫ్లైన్ విధానంలో నిర్వహించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో మార్చి 15న టెట్-2024 నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. మార్చి 27న దరఖాస్తు ప్రక్రియ ప్రారంభంకానుంది. సరైన అర్హతలున్నవారు ఏప్రిల్ 10 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థుల సౌలభ్యం కోసం హెల్ప్‌లైన్లను సైతం విద్యాశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. అభ్యర్థులు మే 15 నుంచి హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష ఫలితాలను జూన్ 12న విడుదలచేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

**అర్హతలివే..**

- టెట్ పేపర్-1కి డీఈడీ అర్హత ఉండాలి. ఇంటర్లో జనరల్ అభ్యర్థులకు 50 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలి.. ఒకవేళ అభ్యర్థులు 2015లోపు డీఈడీలో చేసిఉంటే జనరల్ అభ్యర్థులకుఇంటర్లో 45 శాతం, ఇతరులకు 40 శాతం మార్కులు ఉన్నా అర్హులే.
- టెట్ పేపర్-2కి డిగ్రీ, బీఈడీ ఉండాలి. జనరల్ అభ్యర్థులకు డిగ్రీలో 50 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు ఉండాలి.
- 2015లోపు బీఈడీ అయితే జనరల్కి 50 శాతం, ఇతరులకు 40 శాతం మార్కులు ఉన్నా అర్హులే. సర్వీస్ టీచర్లు కూడా టెట్ రాయవచ్చు.

టెట్ కు సంబందించిన ముఖ్యమైన తేదీలు

- టెట్-2024 నోటిఫికేషన్: 14.03.2024.
- టెట్-2024 ఇన్ఫర్మేషన్ బులిటెన్, సమగ్ర నోటిఫికేషన్: 22.03.2024.
- ఆన్లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు ప్రారంభం: 27.03.2024.
- ఆన్లైన్ దరఖాస్తు. ఫీజు చెల్లింపునకు చివరితేది: 10.04.2024.
- హాల్టికెట్ల డౌన్లోడ్: 15.05.2024 నుంచి.
- టెట్-2024 పరీక్ష తేదీలు: 20.05.2024 - 03.06.2024.
- పరీక్ష సమయం: ఉదయం 9 గం. - 11.30 గం. వరకు, మధ్యాహ్నం 2 గం.- సాయంత్రం 4.30 వరకు.
- టెట్-2024 ఫలితాల వెల్లడి: 12.06.2024.

## ఏప్రిల్ 01న ప్రారంభం కానున్న 2వ విడత కానిస్టేబుల్ ట్రైనింగ్

తీన్మార్ బ్యూరో, మార్చి 23 (తీన్మార్ న్యూస్): కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి రెండో విడత ట్రైనింగ్ ఏప్రిల్ 01 నుంచి ప్రారంభం అవుతుందని టిఎస్ఎస్పి ప్రకటించింది. తొలి దశలో ఫిబ్రవరి 21 నుంచి శిక్షణ ప్రారంభం అయ్యింది. అయితే సరిపడా వసతులు లేకపోవడంతో మిగతా వారి ట్రైనింగ్ తాత్కాలికంగా వాయిదా వేశారు. ఇప్పుడు వసతులు కల్పించామని, 4250 మంది కానిస్టేబుళ్లకు ఏప్రిల్ 1 నుంచి శిక్షణ ప్రారంభిస్తామని టిఎస్ఎస్పి వెల్లడించింది.




## గత ప్రభుత్వ ఉత్తర్వులను ఉపసంహరించుకున్న కాంగ్రెస్ సర్కార్

తెలంగాణ బ్యూరో, మార్చి 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖలో నియామకాలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం ప్రకటించింది. ఈ శాఖలో గతంలో కారుణ్య నియామకాలను రద్దు చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏప్రిల్ 29, 2020న ఉత్తర్వులు వెలువరించింది. తాజాగా ఆ ఉత్తర్వులను కాంగ్రెస్ సర్కార్ ఉపసహంరించుకుంది. దీంతో ఈ శాఖలో కారుణ్య నియామకాలు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన యూనిఫాం పాలసీపై ఫోకస్ పెట్టాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ పరిధిలోని అన్ని కార్యాలయాలకు %జవీణ% ఆదేశాలు జారీ చేశారు. గతంలో కారుణ్య నియామకం కోసం అర్జీ పెట్టుకున్నవారికి మరో విడుత అప్లికేషన్ ఫార్మాట్‌ను రెడీ చేయాలని సూచించారు. మరోసారి దరఖాస్తు పెట్టుకునేందుకు వారికి చాన్స్ ఇవ్వనున్నారు. చనిపోయిన విద్యుత్ ఉద్యోగల జీవిత భాగస్వాములు/పిల్లలకి మాత్రమే కాకుండా విధి నిర్వహణకు శారీరకంగా స్థోమత లేని ఎంప్లాయిస్ విషయంలోనూ కారుణ్య నియామకాలు చేపట్టాలని %జవీణ% జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఆయా కుటుంబాలకు భారీ ఊరట దక్కనుంది. పురపాలికలు, పంచాయతీ రాజ్, స్థానిక సంస్థల్లో లేదా ఏదేని గవర్నమెంట్ శాఖల్లో పనిచేస్తూ చనిపోయిన, లేదా ఏదైనా కారణంతో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగి భాగస్వామి లేదా పిల్లల్లో ఒకరికి జాబ్ కల్పించడమే కారుణ్య నియామకం. ఉద్యోగి మృతితో మానసిక కుంగుబాటుతో పాటు జీతం రాక వారి ఫ్యామిలీలు ఆర్థిక ఇక్కట్లు పడుతున్నాయి. అందుకే వారి కోసం మానవతా దృక్పథంలో ఆలోచించి కారణ్య నియామకాలు చేపడుతూ ఉంటారు.

## 2వ రోజు ఐపిఎల్ లో పంజా విసిరిన పంజాబ్ కింగ్స్

### ఓటమి పాలైన ఢిల్లీ క్యాపిటల్స్



న్యూ ఢిల్లీ, మార్చి 23 (తీన్మార్ న్యూస్): ఐపీఎల్ లో శనివారం పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్ కు ఉత్కంఠ భరిత ముగింపు లభించింది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 175 పరుగుల విజయలక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ 19.2 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి ఛేదించింది. ఆఖరి ఓవర్లో విజయానికి 6 పరుగులు అవసరంగా కాగా, లియామ్ లివింగ్ స్టన్ ఓ భారీ సిక్స్ తో పంజాబ్ విజయాన్ని ఖాయం చేశాడు. లివింగ్ స్టన్ 21 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 38 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అంతకుముందు, పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ లో శామ్ కరన్ అర్ధసెంచరీతో రాణించాడు. శామ్ కరన్ 47 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్సుతో 63 పరుగులు చేశాడు. అయితే, ఇన్నింగ్స్ 19వ ఓవర్ బౌలింగ్ చేసిన ఢిల్లీ పేసర్ ఖలీల్ అహ్మద్ వరుస బంతుల్లో శామ్ కరన్, శశాంక్ సింగ్ (0)లను అవుట్ చేయడంతో మ్యాచ్ లో ఉత్కంఠ నెలకొంది. అయితే, హార్డ్ హిట్టింగ్ బ్యాట్స్ మన్ లివింగ్ స్టన్ క్రీజులో ఉండడం పంజాబ్ విజయానికి ఢోకా లేకుండా పోయింది. పంజాబ్ కింగ్స్ ఛేజింగ్ లో కెప్టెన్ శిఖర్ ధావన్ 22, ప్రభ్ సిమ్రన్ సింగ్ 26 పరుగులు చేశారు. ఓపెనర్ గా వచ్చిన జానీ బెయిర్ స్టో (9) నిరాశపరిచాడు. టీమిండియా ఆటగాడు, వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మ కూడా పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. జితేశ్ 9 పరుగులు చేసి కుల్దీప్ యాదవ్ బౌలింగ్ లో వెనుదిరిగాడు. ఢిల్లీ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, కుల్దీప్ యాదవ్ 2, ఇషాంత్ శర్మ 1 వికెట్ తీశారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను బర్తరఫ్ చేయాలి

తెలంగాణ బ్యూరో, మార్చి 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఫైరయ్యారు. సమస్యలపై ప్రజలు ఫోన్ చేస్తే కూడా ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని ఆరు గ్యారెంటీలకు తోడుగా ఆయన బూతులను ఏడో గ్యారెంటీగా ఇస్తున్నాడని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారని ఆయనను అవేశం స్టార్ గా మారరని ఎద్దేవా చేశారు. కల్యాణలక్ష్మీ చెక్కులు తనతో పంపిణీ చేయవద్దని పొన్నం ఎమ్మార్వోలతో మాట్లాడిన ఆడియోలు బయటకు వచ్చాయని అలాంటి మాటలు సిగ్గు చేటని విమర్శించారు. ఆర్డీవోపై చర్యలు తీసుకుంటే మంత్రి పొన్నంపై కూడా చర్యలు తీసుకుని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో, ఎమ్మార్వోలకు తన నుండి ఒక్క ఫోన్ కాల్ వచ్చినట్లు ఉన్నా తాను ఎలాంటి ఛాలెంజ్ కైనా సిద్ధమని కౌశిక్ సవాల్ విసిరారు. ఈ ఆవేశం స్టార్ కు మంత్రి పదవి కుక్కకి బొక్క దొరికినట్టుగా ఉందన్నారు. దానం నాగేందర్ పార్టీ మారడంపై స్పీకర్ ఫిర్యాదు చేశామని అయినా, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ ని ప్రకటించారని అన్నారు. ఇప్పటికైనా దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరుతున్నట్లు పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు.

## అక్రమంగా కేసు పెట్టారు

**మొదటి పేజీ తరువాయి**

కవిత. ఎన్ని కుట్రలు చేసినా నిజమే గెలుస్తుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని చెప్పారు. ఈ అరెస్ట్ ల మీద ఈసీ దృష్టి సారించాలన్నారు. కోర్టు నుంచి బయటకు వెళ్లే సమయంలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. మరో వైపు కవిత కస్టడీని మరో మూడు రోజులు పొడిగించింది కోర్టు. కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత ఇద్దరినీ కలిపి విచారించాల్సిన అవసరం ఉందని కస్టడీ పొడిగించాలంటూ పిటీషన్ దాఖలు చేసింది ఈడీ. ఈ వాదనలతో ఏకీభవించిన కోర్టు కవిత కస్టడీని మరో మూడు రోజులు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2024, మార్చి 23వ తేదీతో కవిత కస్టడీ ముగుస్తుంది. ఈ క్రమంలోనే పొడిగింపు కోసం పిటీషన్ దాఖలు చేసింది ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్. ఐదు రోజుల కస్టడీ కోరగా మూడు రోజుల కస్టడీ పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఏప్రిల్ 01న పాఠశాలల్లో ప్రారంభం కానున్న కొత్త సెషన్

**మొదటి పేజీ తరువాయి**

ఆధారంగా జదీూజు ఈ నవీకరణను విడుదల చేసింది. పాఠశాల విద్యా పుస్తకాలను తయారు చేసే బాధ్యత నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్‌పై ఉంటుంది. కొత్త సెషన్ 2024-25కి సంబంధించిన అప్‌డేట్ రిపోర్ట్ %చీజజు=ు% ద్వారా %జదీూజు%కి అందిస్తుంది. %చీజజు=ు% తన నివేదికలో %జదీూజు%కి 2024-25కి సంబంధించి 3 నుండి 6 తరగతులకు కొత్త సిలబస్,పాఠ్యపుస్తకాలను సిద్ధం చేస్తున్నామని, ఇవి త్వరలో విడుదల అవుతాయని తెలిపింది. మిగతా తరగతుల సిలబస్‌లో ఎలాంటి మార్పు లేదని వెల్లడించింది. %జదీూజు% దాని అనుబంధ పాఠశాలలకు ఒక కమ్యూనికేషన్ పంపింది. దీనిలో %జదీూజు% డైరెక్టర్ (అకడమిక్స్) జోసెఫ్ ఇమ్మాన్యుయేల్ %చీజజు=ు% 3 నుండి 6 తరగతులకు మాత్రమే కొత్త సిలబస్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల, 2023-24 సెషన్‌లో %చీజజు=ు% జారీ చేసిన సిలబస్‌కు బదులుగా ఈ తరగతులకు కొత్త సిలబస్‌ను అమలు చేయాలని పాఠశాలలకు సూచించింది. మిగిలిన తరగతుల సిలబస్‌లో ఎటువంటి మార్పు లేదు. కాబట్టి పాత సిలబస్‌లోనే అధ్యయనాలు నిర్వహిస్తారు. కమ్యూనికేషన్స్‌లో బ్రిడ్జ్ కోర్సుకు సంబంధించిన సమాచారం కూడా ఇచ్చింది. ఎన్‌సీఈఆర్‌టీ ద్వారా క్లాస్-6కి బ్రిడ్జ్ కోర్సు, క్లాస్-3కి మార్గదర్శకాలను కూడా సిద్ధం చేస్తున్నామని, దీంతో విద్యార్థులు పాత పద్ధతి నుంచి కొత్త సిలబస్‌లోకి మారేందుకు వీలుగా ఉంటుందని చెబుతున్నారు. ఈ వనరులను %చీజజు=ు% నుండి పొందిన తర్వాత అన్ని పాఠశాలల్లో ఆన్‌లైన్ ఉంచుతారు. అంతేకాకుండా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కోసం %జదీూజు% ద్వారా సామర్థ్య నిర్మాణ కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. దీనిలో వారికి కొత్త విద్యా విధానం- 2020 (%చీజూ%-2020) ప్రకారం బోధనా నైపుణ్యాలను బోధిస్తారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# యూరప్‌ను గమనించండి

యూరప్‌లో ఇటీవల చాలా ముఖ్యమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వాటి ప్రభావం యూరప్ పైనేగాక అమెరికా సహా పాశ్చాత్య ప్రపంచం అంతటిపైన ఉండబోతున్నది. భారత దేశంతో పాటు తక్కిన ప్రపంచానికి కూడా దీని నుంచి మినహాయింపు లేదు. అందువల్ల ఈ యూరోపియన్ పరిణామాలను మనమంతా గమనించక తప్పదు. వివరాలలోకి వెళ్లే ముందు, ఈ నెల 6వ తేదిన జరిగిన యూరోపియన్ యూనియన్ సమావేశ నిర్ణయాలను చెప్పుకోవాలి. బ్రస్సెల్స్‌లో జరిగిన ఆ సమావేశంలో యూరోపియన్ యూనియన్ వారు తమ 32 సంవత్సరాల చరిత్రలో మొదటిసారిగా, 'యూరోపియన్ రక్షణ పారిశ్రామిక వ్యూహం' పేరిట ఒక కీలకమైన పత్రాన్ని రూపొందించి చర్చలు జరిపారు. రెండవ ప్రపంచ యుద్ధం 1945లో ముగిసి 1949లో పాశ్చాత్య దేశాలన్నింటికి కలిపి నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) పేరిట ఉమ్మడి రక్షణ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి కొద్ది దేశాలను మినహాయించి యూరప్ అంతా ఆ నాటో నీడలోనే తన రక్షణను చూసుకుంటూ వస్తున్నది. అన్నింటి కన్న సైనికంగా ఆర్థికంగా శక్తివంతమైన అమెరికా వాటికి నాయకత్వం వహిస్తున్నది. నాటోలో సభ్యత్వం లేకున్నా ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, జపాన్, దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలకు ఆ సంస్థతో, అమెరికాతో సన్నిహిత సైనిక సంబంధాలున్నాయి. అమెరికా ఎక్కడ యుద్ధాలు, దాడులు జరిపినా వీరంతా తమ సైన్యాలను, ఆయుధాలను తోడు పంపుతుంటారు. ఆ విధంగా 74 సంవత్సరాలుగా నాటో ఉండి, అది ఇంకా కొనసాగుతుండగా, యూరోపియన్ యూనియన్‌కు ఇపుడు విడిగా 'రక్షణ పారిశ్రామిక వ్యూహం' ఎందుకు అవసరమైందన్నది జాగ్రత్తగా అర్థం చేసుకోవలసిన విషయం. ఈ వ్యూహాన్ని రూపొందిస్తున్నారంటే నాటో నుంచి బయటకు వెళ్లిపోతారని కాదు. ఆ సంస్థలో కొనసాగుతూనే తమ ప్రత్యేక రక్షణ కోసం, అందుకు అవసరమైన ఆయుధాలు, ఇతర రక్షణ సామగ్రి ఉత్పత్తి కోసం, దాని కోసం కావలసిన నిధులు సమీకరణ కోసం విడిగా యూరప్ పరిధిలో వ్యూహాన్ని తయారు చేసుకుంటారన్నమాట.

బయటకు అనకపోయినా ఇందులో అంతర్లీనంగా, సూచనా మాత్రంగా కనిపిస్తున్న విషయమేమింటే, ఒకవేళ భవిష్యత్తులో ఎప్పుడైనా అటువంటి విధిలేని పరిస్థితి ఏర్పడినట్లయితే అమెరికా ఛత్రచ్ఛాయతో అవసరం లేకుండా తమ రక్షణను తాము చూసుకునేందుకు సిద్ధపడటమన్న మాట. వ్యూహపత్రం వివరాలన్నీ ఇంకా బయటకు రాలేదు గాని ఇప్పుటికి వెల్లడవుతున్న దానిని బట్టి 'యూరోపియన్ దేశాలు తమ రక్షణ కోసం అవసరమైన పారిశ్రామిక సన్నద్ధతను పెంచుకునేందుకు పెట్టుబడులను హెచ్చించాలి. ఆ పని కలిసికట్టుగా చేయాలి. యూరప్ పరిధిలో చేయాలి. యూరోపియన్ యూనియన్‌లో రక్షణ సంబంధ పారిశ్రామిక సన్నద్ధతను సాధించేందుకు ఈ పత్రం ఒక స్పష్టమైన, దీర్ఘకాలికమైన దార్శనికతకు రూపాన్నిస్తుంది' అంటూ ఆ పత్రం పేర్కొన్నది. ఇందులో ఒక్కొక్క మాట, ప్రతి ఒక్క పదం ఎంత అర్థం కలదో, వాటి లోతు, విస్తృతి ఏమిటో నిర్వచిస్తూ పోవాలంటే చాలా పెద్ద వ్యాసం అవుతుంది. అది అక్కర లేకుండా యథాతథంగా, స్థూలంగా ఆలోచించినా యూరప్ ఇపుడు ఏవిధంగా సరికొత్తగా ఆలోచిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి కొత్త ఆలోచనకు కారణం ఏమిటన్నది గ్రహించవలసిన ప్రశ్న. ఆ కారణాలనైతే యూరోపియన్ యూనియన్ తన పత్రంలో పేర్కొన్నట్లు లేదు. సమావేశ వివరాలను మీడియాకు తెలియజేసిన యూరోపియన్ కమిషనర్ (ఇంటర్నల్ మార్కెట్) థియెరీ బ్రిటన్ కూడా వివరించలేదు. అయితే ఆయన గమనార్హమైన మాట ఒకటి అన్నారు. యూరోప్ ఖండంలో తీవ్రస్థాయి యుద్ధం తిరిగి మొదలైనందున మనం రక్షణ సంబంధమైన సాంకేతిక పరిజ్ఞానం విషయంలోగాని, ఉత్పత్తుల విషయంలోగాని, మరిన్ని ఉత్పత్తులు, వేగవంతమైన ఉత్పత్తుల విషయంలో గాని మనం ఇక ఏ మాత్రం తాత్సారం చేయలేము అన్నారాయన. ఇవి కూడా చాలా అర్థవంతమైన మాటలైనట్లు కనిపిస్తున్నదే. ఇందుకు సంబంధించి మన చర్చను కొంత విస్తరించి అర్థం చేసుకోవలసిన విషయాలు కొన్నున్నాయి. మొత్తం ఈ పరిణామన్ని గ్రహించటానికి అవి కీలకం కూడా. యూరప్‌లో తీవ్రస్థాయి యుద్ధం తిరిగి మొదలుకావటమన్నది బ్రెటన్ అన్నది. ఉక్రెయిన్యా యుద్ధం గురించి రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్‌లో చిన్నచిన్న యుద్ధాలు కొన్ని జరిగినా ఇది అతి పెద్దది. ఒకవైపు మొత్తం నాటో రాజ్యాలు, మరొక వైపు రష్యా ఒంటరిగా మోహరించి ఉన్నాయి. యుద్ధం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడవ ఏట ప్రవేశించింది. ఎవరిని ఎవరూ స్పష్టమైన రీతిలో ఓడించలేకపోతున్నారు. యుద్ధం ఎంత కాలమైనా సాగించగలమని రష్యా పదేపదే ప్రకటిస్తున్నది. ప్రస్తుతం వారిదే పైచేయిగా ఉంది. ఉక్రెయిన్‌కు నాటో మొత్తం కలిసి భారీ ఎత్తున ఆయుధాలను, నిధులను రెండేళ్లుగా సమకూర్చుతున్నా ఉపయోగం ఉండటం లేదు. ఈ క్రమంలో గమనించదగ్గవి మూడు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం యూరప్ కొత్త నిర్ణయానికి కారణం అవే కావచ్చు. యుద్ధం ఇంకా ఎన్నేళ్లు సాగేదీ తెలియని స్థితిలో ఈ భారాలన్నీ మోసేందుకు వీరిలో సుముఖత తగ్గుతున్నది. దానితో, రష్యాకు కొంత భూభాగాన్ని వదలివేసుకుని సంధీ చేసుకోవలసిందిగా ఉక్రెయిన్ పైవత్తిడి తెస్తున్నారు. ఇది చాలదన్నట్లు మరొక రెండు భయాలు మొదలయ్యాయి యూరప్ దేశాలకు. ఒకటి, రష్యన్లు ఉక్రెయిన్‌ను ఓడించిన తర్వాత ఇతర యూరోపియన్ దేశాలపై కూడా యుద్ధం సాగించగలరేమోనన్న అనుమానం. రెండు, వచ్చే నవంబర్‌లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ గెలిచిన పక్షంలో ఆయన కొంతకాలంగా హెచ్చరిస్తున్నట్లు నాటోను అనాథగా మార్చగలరేమోనని. ఇటువంటివి జరిగిన పక్షంలో పరిస్థితి ఏమిటి? అందరూ కలిసి ఉన్నపుడే రష్యాను ఆపలేకపోతున్నవారు అపుడేమి చేయగలరు? పైగా యూరప్ అర్థికస్థితి, పారిశ్రామికవాణిజ్య రంగాలు క్రమంగా బలహీనపడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా తమ రాజకీయ ప్రాబల్యం తగ్గుతూ చైనా, రష్యాల బలిమి పెరుగుతున్నది. 1991లో సోవియెట్ పతనం, వార్సా కూటమి రద్దు తర్వాత అమెరికా నాయకత్వాన ఏక ధ్రువ ప్రపంచం కొంత కాలం సాగి, ఇపుడు అందరికీ బహుళ ధ్రువ ప్రపంచం పట్ల ఆకర్షణ పెరుగుతున్నది. ఈ సమస్యలను అమెరికా, యూరప్ సవ్యమైన రీతిలో పరిష్కరించుకునేందుకు బదులు నాటోను మరింత విస్తరిస్తూ రష్యా సరిహద్దుల వరకు తీసుకు వెళ్ళింది. నిజానికి ఉక్రెయిన్‌పై రష్యా దాడికి అదే మూలకారణమన్నది బహిరంగ రహస్యం. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో బ్రిటన్, ఫ్రాన్స్‌లు తమ వలస పాలనా సంస్కృతిని మరవలేక, ఉక్రెయిన్‌కు నేరుగా తమ సైన్యాన్ని పంపటం లేదా పంపే ఆలోచన చేయటం వంటివి చేస్తున్నారు.

# ఓయూ ఉద్యమ కెరటం అశోక్ కి డాక్టరేట్

హైదరాబాద్, మార్చి 23(తీన్మార్ న్యూస్): పుట్టిన కొన్నాళ్లకే పోలియో బారిన పడ్డాడు. అయినా ఏ మాత్రం కృంగిపోకుండా జీవితంలో ఏదైనా సాధించాలనుకున్నాడు. తల్లిదండ్రుల సంరక్షణలో చదువుల్లో రాణించాడు. పట్టు వదలని విక్రమార్కుడిలా భీష్మించాడు. ఉన్నత చదువుల్లో రాణిస్తూనే తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమ కెరటమయ్యాడు. రాజకీయాల్లో రాణించాడు. తనలాంటి అంగవైకల్యం గలవారికి రాజకీయాల్లో సమాన అవకాశాలు దక్కేలా చూడాలని పరిశోధన మొదలుపెట్టాడు. ఆ పరిశోధన విజయవంతంగా పూర్తి చేసుకొని ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నాడు యాదాద్రి జిల్లాకు చెందిన ఎర్రోళ్ల(నకరకంటి) అశోక్. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన వ్యక్తి అశోక్, ఉస్మానియా యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రం పొలిటికల్ పార్టిసిపేషన్ పర్సన్స్ విత్ డిజబిలిటీ ఏ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్(రాజకీయాల్లో దివ్యాంగుల భాగస్వామ్యం తెలంగాణలో అధ్యయనం) అనే అంశంపై ఓయూ రాజనీతి శాస్త్రం విశ్రాంత ప్రొఫెసర్ జాడి ముసలయ్య(హెచ్ఓడీ) పర్యవేక్షణలో పరిశోదన పూర్తి చేశారు. రాజకీయ హక్కుల కోసం అనే అంశంతో తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. అందుకు అత్యున్నత పీహెచ్ డీ డిగ్రీని ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది. ఈ పరిశోధన దేశ, రాష్ట్ర రాజకీయాల్లో దివ్యాంగులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో రాజకీయ ప్రాధాన్యత లేనందున వారికి చట్టసభల్లో కచ్చితమైన అవకాశాలు కల్పించాలని తెలియపరుస్తూ వివిధ రాజకీయ పార్టీలు, నాయకులకు ఈ అంశం ఎంతో ఉపయోగపడుతుంది అని అశోక్ తెలిపారు.







## కుటుంబం నేపథ్యం

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలోని ఎర్రోళ్ల(నకరకంటి) మల్లయ్య నరసమ్మలకు అశోక్ జన్మించారు. ఒక ఆడబిడ్డ, అయిదుగురు అన్నదమ్ముల్లో చివరి వ్యక్తి. అర్ధాంగి శ్రావణి, కూతురు హెశు శ్రీ, కుమారుడు ఓపీర్ కరుణ కుమార్ లు. నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. తన అక్క వివిధ ప్రాంతాలకు వలస కూలీలుగా పనులకు వెళ్లేవారు. ఆ సందర్భంలో ప్రాథమిక విద్యాభ్యాసంలో ఆటంకం ఏర్పడినా చదువును ఎక్కడ నిర్లక్ష్యం చేయలేదు. ప్రపంచంలోనే ఉన్నత విద్యావంతులు, మేధావుల్లో ఒకరైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకున్నారు. తన మేనమామ కాసర్ల లింగయ్య, భువనగిరి మాజీ జడ్పీటీసీ సందెల సుధాకర్ ప్రోత్సాహంతో సొంతూరు వెల్లంకిలో ప్రభుత్వ పాఠశాలలో 10 తరగతి పూర్తి చేశారు. అనంతరం పద్మశాలి(నేత) పని చేసుకుంటూనే రామన్నపేటలో ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్, డిగ్రీ, పూర్తి చేసి.. 2009లో ఓయూలో పీజీ పూర్తి చేశారు. 2011లో ఓయూలో ఎంఎస్ డబ్ల్యు, 2012లో బీఈడీ పూర్తి చేశారు. 2017లో పీహెచ్ డీలో చేరారు. ఎనిమిదో తరగతి చదివే రోజుల్లోనే రాజకీయాలకు ఆకర్షితుడై విద్యార్థి నాయకుడిగా మొదలై విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడిగా పోరాటాలు చేశారు. పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా గతంలో పనిచేశారు.

## పద్మశ్రీ కూరెళ్ల అభినందన

వికలాంగుల హక్కుల కోసం పని చేశారు. ఉన్నత విద్యకై ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చిన తర్వాత ఓయూ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో సుదీర్ఘ కాలం పాటు క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీఆర్ఎస్(టీఆర్ఎస్) అధ్యక్షుడు కేసీఆర్, ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశారు. అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. తన కాలు రెండుసార్లు విరిగినా మొక్కవోని ధైర్యంతో పోరాడారు. ఈక్రమంలో తనపై అనేక కేసులు బనాయించి పలుమార్లు బైండోవర్లుగా నిర్బంధించినా తన పోరాటం మాత్రం ఆపలేదు. తెలంగాణ కొరకై ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్నారు.

## వారి సహకారంతో..

ఉన్నత విద్యలో ఆర్థికంగా, మాటపూర్వకంగా, వివిధ సహాయ సహకారాలు అందించిన వెల్లంకి గ్రామం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, రావిటి మల్లికార్జున్, మాజీ సర్పంచ్ కూరెళ్ల నరసింహాచారి, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్, తూడి మురళీధర్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, తాళ్లపల్లి మధుసూదన్ రెడ్డి, మడూరి ప్రభాకర్ రావుకు, స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, ప్రొఫెసర్ ఎం.బ్రహ్మానందం, రంజిత్ ఓపిర్, జేమ్స్ జగదీష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా భగత్ సింగ్ 93 వ వర్ధంతి

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలో వివిధ సంఘాల నాయకులు వర్ధంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ, మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం, సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన దేశభక్తి, అని చాటుదాం. పిడిఎస్యు, పివైఎల్, అంబేద్కర్ యువజన సంఘం, వివిధ ప్రజాసంఘాలు స్వాతంత్ర సమరయోధుడు విప్లవ వీర కిశోరం షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా స్థానిక మక్తల్ లో ఎ టూ జెడ్ మెడికల్ ముందున్న చౌరస్తా కు భగత్ సింగ్ చౌరస్తా గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు, పి వై ఎల్, అంబేద్కర్ యువజన సంఘం, మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతు 1931 మార్చి 23 భగత్ సింగ్, రాజగురు ,సుఖ్దేవులు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేత అతి చిన్న వయసులో ఉరి తీయబడ్డారు. అమరు లైనారు. 1947లో నల్లదొర లకు అధికారం వచ్చింది. దేశ పాలకులు దేశభక్తిని వదిలి విదేశీ సామ్రాజ్యవాదులకు ఊడిగం చేస్తున్నారు. దేశ సంపదను సార్వభౌమాత్వాన్ని తాకట్టుపెట్టబ డుతున్నారు. రాజ్యాంగ హక్కులను స్వేచ్ఛ స్వతంత్రాలను కాలరాచి నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు. కష్టజీవులైన కార్మికులు, కర్షకులు దినసరి కూలీలు, అర్ధాకలితో అలమటిస్తూనే ఉన్నారు.

దేశంలో 40 శాతంగా ఉన్న యువజనలు ఉద్యోగ ఉపాధి లేక నిర్వీర్యమైపోతున్నారు. మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదు ఖాళీలను భర్తీ చేయలేదు కర్త పరిశ్రమల స్థాపించలేదు, ప్రభుత్వ రంగ ప్రవేట్ సంస్థలను ఆధార అంబానీలకు ఇచ్చివేస్తున్నారు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు ఉద్యోగ ఉపాధి లేక యువత దిక్కుతోచని స్థితిలో ఉన్నది ప్రజా సమస్యలు పరిష్కారం చూపలేని మోడీ ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచుతున్నారు. "సిఏఏ ,పౌరసత్వ చట్టం తెచ్చి మత వ్యతిరేకతతో ముస్లిం ప్రజలకు ఈ దేశంలో పౌరసత్వం ఇవ్వరాదని ముస్లిం ప్రజలను బయోందోళన లకు గురిచేస్తా ఉన్నారు. చైనా, శ్రీలంక ఇతర దేశాలలో బుద్ధ మతాన్ని నమ్మే ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. బౌద్ధమతం భారతదేశానిదే, అని ఆ దేశాలు పౌరసత్వం ఇవ్వకుండా మన దేశానికి వెళ్లగొడితే, మోడీ వారందరికీ దేశ పౌరసత్వం ఇస్తాడట ఇది సాధ్యమయ్యే పని కాదు కాబట్టి మతమాధారంగా పౌరసత్వం ఇచ్చే నరేంద్ర మోడీ విధానం ముస్లిం మతస్థులను భయపెట్టడానికి చేసే కుట్రగా అర్థం చేసుకోవాలి మతం చాటున కార్పొరేట్ ధనవంతుల ప్రజల సంపదను దోచిపెట్టడానికి మోడీ మతోన్మాదాన్ని ఉపయోగిస్తున్నాడు దేశ ప్రజల్లో అభద్రతాభావాన్ని పెంచే ప్రజల మధ్య విభజన తెచ్చే ఎన్ ఆర్ సి, సి ఏ ఏ చట్టాలను రద్దు చేయాలన్నారు. మణిపూర్ లో రెండు జాతుల మధ్య చిచ్చు రగిలిచ్చి మహిళను వివస్త్రాలు చేసి ఊరేగించి అమానుషంగా అవమానంగా మహిళలపై అత్యాచార ఘటనలు ఎన్నో జరుగుతూనే ఉన్నాయి. బిజెపి అనుసరిస్తున్న ప్రజాస్వామిక కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాస్తు వారికి అనుకూలమైన విధానాలని అమలు చేస్తా ఉన్నారు. అయోధ్యలో రామాలయాన్ని దీనికోసం ఉపయోగించుకున్నారు. దేశ సంపదను వారికి దోచి పెట్టే విధంగా ఉపయోగించుకున్నారు. అందుకు యువకులు దీనికి వ్యతిరేకంగా దేశభక్తిని పెంపొందించి మన దేశ రాజ్యాంగాన్ని హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృద్వీరాజ్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధా, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి అజయ్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సలీమ్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యక్షులు భూటో అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శారదా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వెంకటేష్, ఆంజనేయులు, త్రిమూర్తులు, పీడీ ఎస్ యు పి వై ఎల్ నాయకులు సంధ్య, ఆనంద్, మల్లేష్ మహదేవి, నర్సమ్మ, శేఖర్, రఘు, గోపి, తద్దితరులు పాల్గిన్నారు.






# జర్నలిస్టుల కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

**- జర్నలిస్టులకు భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛకై ప్రత్యేక చట్టాల రూపొందించాలి**
**- జర్నలిస్టుల హక్కుల సాధనకై ఉద్యమించి సాధించుకుంటాం**
**- సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే, రాజకీయ నాయకులకు వినతి పత్రాలు అందజేత**
**- టియుడబ్ల్యూ (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్.**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల కోసం జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు శాంతి భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛకు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని టి యుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శనివారం జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఐ జే యు ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డేను పురస్కరించుకొని ధర్నా చేశారు. అంతకుముందు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు చిత్రపటాలకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.మాధవరావు, జాతీయ నాయకులు మాల్యాల బాలస్వామి, ప్రశాంత్,ఉషన్నలు




మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును మార్చుకోవాలని, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో షాహిద్ భగత్ సింగ్ అమరవీరుడు అయిన మార్చి 23న మూడు ప్రధాన అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. చాలా కాలంగా ప్రభుత్వం ముందు పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా దేశంలో ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా రాకతో మీడియా దృష్టాంతంలో పెనుమార్పు వచ్చిందన్నారు. ఈ మేరకు మీడియా సమస్యల యొక్క మొత్తం సమస్యలు పరిష్కరించడానికి కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేస్తే సమాధానం వస్తుందన్నారు. జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక జాతీయ శాసనాన్ని రూపొందించడం ద్వారా మీడియా భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పరిగణించబడుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి జర్నలిస్టులకు స్వేచ్ఛ చాలా ముఖ్యమైనదని, కానీ ఆ స్వేచ్ఛ అంతకంతకూ దెబ్బ తింటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిస్టులు కాని వారి కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయడం, వాటి డిమాండ్లతో కూడిన మజితియా వేజ్ బోర్డ్, 2007లో ఏర్పాటైందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో సగం ద్రవ్యోల్బణం చాలా నిటారుగా ఉందిని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు వేతనాలు రెండుసార్లు సవరించబడ్డాయని, అయితే వార్తాపత్రిక పరిశ్రమ ఉద్యోగులు పెంచకుండా మిగిలిపోయింది అన్నారు. ఈ సమస్యలు చాలా ముఖ్యమైనవి, సరిగ్గా పరిష్కరించబడినవి మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో చాలా దూరం వెళ్తాయన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు కూడా మా డిమాండ్‌లకు మద్దతు ఇవ్వాలని, రాబోయే ఎన్నికల కోసం మీ ఎజెండాలో వాటిని చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యపై గళం విప్పుతానని, వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వల్లే జర్నలిస్టులు కు న్యాయం జరుగుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులకు మీ విన్నపాలను సమర్పించి కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులపై సానుకూలత గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ రిపోర్టర్లు,పొర్ల రెడ్డి శ్రీనివాసరావు, జగత్ పల్లి రాజు, నాకొండ యాదవ్, వెంకట్ గౌడ్, రాజేందర్, ఉర్దు కమల్ రాజు, గంధం దినేష్, భాస్కర్, మోహన్, సీల్ మార్తి ఆంజనేయులు,విజయ్, శ్రీనాథ్, స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా తేజ వర్ధన్, అంజి, బి.టీవీ రవి కుమార్, తరుణ్, వహీద్, ఫరూక్ పటేల్ ప్రెస్ అధ్యక్షులు బాలవర్ధన్, సిందే శ్రీను వాసులు, విజయ్, పరుశురాం, రాజేంద్రప్రసాద్ శెట్టి, భానుప్రకాశ్ గౌడ్, కృష్ణ శ్రీనివాసులు, కృష్ణ, విజయ్, బాలరాజు, నక్క కృష్ణ యాదవ్, వెంకటేష్ గౌడ్, వివిధ మండలాల రిపోర్టర్ లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జ్వరాల నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

- విస్తరిస్తున్న దోమలు వ్యాపిస్తున్న వ్యాధులు
- ప్రజలను చైతన్యపరచుటకై విస్తృతంగా కార్యక్రమం చేపట్టండి
- ముందస్తు జాగ్రత్తలే నివారణకు విరుగుడు
- ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): విష జ్వరాలు ప్రబలకుండా ముఖ్యంగా చికెన్ గున్య, మలేరియా, టైఫాయిడ్, డెంగీ జ్వరాలు నివారణ చర్యల గురించి ప్రజలను చైతన్యపరచుటకై అవగాహన, ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, దంతనూర్ గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ పర్యటించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ విస్తరిస్తున్న విష జ్వరాలను నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో డాక్టర్లు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. జ్వరల సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని శాఖ అధికారులను ఆదేశించారు.

దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాల ద్వారా పొగ కొట్టాలని, వీధుల్లో, డ్రెయిన్లలో చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు. చెత్త, మురుగు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. డ్రెయిన్లలో పూడికలు తొలగించి మురుగునీటి పారుదల వ్యవస్థను తీర్చిదిద్దాలని అన్నారు. జ్వర లక్షణాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలని, రక్త నమూనాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నాగన్న, ఉ పాధ్యక్షులు వడ్డే కృష్ణ, అజ్జకొల్లు తిరుపతిరెడ్డి, సాయిబాబా దుప్పల్లి మహాదేవగౌడ్, హనుమాన్ రావు, గ్రామ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న, నాగరాజు గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాల్ని వెలుగులోకి తెస్తున్న జర్నలిస్ట్ లను నల్ల గొర్రెలు గా పోల్చిన ఐఎంఎ సంఘ నాయకులు

- బేషరతు గా క్షమాపణ చెప్పాలని

## యారవ సురేష్ డిమాండ్



నేరేడుచర్ల, మార్చి 23(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా కేంద్రం లో భ్రూణ హత్యలు చేస్తూ తల్లి గర్భం లో వుండగానే తాము మహిళలు అని మరచి అబార్షన్ చేస్తున్న కొందరు మహిళ డాక్టర్ల పై ఆధారాల తో వార్తలు రాస్తున్న జర్నలిస్ట్ లను కొందరు ఐఎంఎ నాయకులు నల్ల గొర్రెలు అని వ్యాఖ్యానించడాన్ని నేను ఒక రిపోటర్ యారవ సురేష్ గా కండిస్తున్నాను. జర్నలిస్ట్ లు అనే వారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా పని చేస్తూ సమాజం లో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీసి ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు ఇప్పటికప్పుడు చేర వేస్తూ సమస్యల పరిష్కారం కొరకు నిత్యం కృషి చేసే వారు జర్నలిస్టులు అని కొనియాడారు. అటువంటి జర్నలిస్ట్ లను కొందరు ఐఎంఎ నాయకులు నల్ల గొర్రెలు అని సంబోధన చేయడం ను పూర్తి స్థాయిలో ఖండిస్తున్నామని తక్షణమే జర్నలిస్ట్ లకు బేషరతు గా క్షమాపణ చెప్పాలనీ, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

భ్రూణ హత్యలు చేస్తున్న హాస్పిటల్ లను రద్దు చేయాలి అదే విధంగా వారికి ఇచ్చిన డాక్టర్ పట్టాలని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో వారు ఎక్కడ వైద్య వృత్తి చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతం లో పలుమార్లు అబార్షన్లు చేసి ఆధారాల తో దొరికన అధికారులు చర్యలు తీసుకోక పోవడం వల్లనే జిల్లా లో భ్రూణ హత్యలు రోజు రోజుకీ పెరిగి పోతున్నాయి అని గుర్తు చేశారు. ఆడ వాళ్లకు ఆడ వాళ్ళే శత్రువులు అనడం స్త్రీ జాతికి సిగ్గు చేటు అడ పిల్ల పుడుతోంది అని తెలిసి కూడా సాటి లేడీ డాక్టర్లు కొందరు డబ్బు కోసం భ్రూణ హత్యలు చేయడం సమాజానికి సిగ్గు చేటు అన్నారు.

# మండల కేంద్రంలోని రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన ఏబీవీఎస్ఎఫ్ డివైఎఫ్ఐ నాయకులు




శాయంపేట, మార్చి 23 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండల కేంద్రంలోని రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చినట్టు ఏబీవీఎస్ఎఫ్ డివైఎఫ్ఐ నాయకులు ఒక ప్రకటనలో తెలియజేసారు. అనంతరం ఏబీవీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ మాట్లాడుతూ రేషన్ షాపుల్లో తూనికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. దాదాపుగా ఒక్కక్కరి రేషన్ పైన మూడు కిలోల వరకు మోసం చేస్తూ పేద ప్రజల పొట్టకొడుతూ సొమ్ము చేస్కుంటున్న రేషన్ డీలర్ల పైన చర్యలు తీస్కొని ప్రజలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు. ఎమ్మార్వో స్పందించి తూనికలు తనిఖీ చేపిస్తామని హామీ ఇచ్చారని తెలియజేసారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకులు రాజశేఖర్, మనోజ్ పాల్గొన్నారు.

# ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం.

## "జర్నలిజంకు స్వేచ్ఛను ఇవ్వండి"

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): జర్నలిస్టులు రాసే రాతలపై వెక్కిచేస్తలు ఉండరాదు

జర్నలిస్టులు అంటే డబ్బు కూడపెట్టేవారు కాదు, సమాజానికి వారధిగా పనిచేసేవారు. పెంపుడు కుక్కలను ఒళ్ళో కూర్చోపెట్టుకుంటాం కాని సాటి జర్నలిస్ట్ ను అనగాదొక్కుతాం. ఎంత సిగ్గుచేటు అని జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు స్వేచ్ఛ భంగం కలిగించే విధంగా ఉన్నాయి. దొంగతనాలు దోపిడీలు చేసే ముఠాలపై ప్రత్యేక కథనాలు రాసిన జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి. జర్నలిజం అంటే తన వ్యక్తిగత ప్రయోజనాలకు కాదు ఎవరు తప్పు చేసినా వేలెత్తి చూపటమే జర్నలిజం. పెద్ద భూతంలా చూపిస్తున్న అక్రిడిటేషన్ కార్డు కాదు జర్నలిజం అంటే కథనాలను వెలికితీస్తూ ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేదే మీడియా. యూనియన్ల పేర్లతో జర్నలిజాన్ని కించపరచొద్దు. ప్లాట్ల కోసం, భూముల కోసం, డబ్బు కోసం, సొంత లాభాల కోసం మీడియా స్వేచ్ఛను తాకట్టు పెట్టరాదు. ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం

### జర్నలిజంకు స్వేచ్ఛను ఇవ్వండి

1948 మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన యొక్క ఆర్టికల్ 19 కింద పొందుపరిచిన భావ ప్రకటన స్వేచ్ఛ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 1991లో విండ్ హాంగ్ లో ఆఫ్రికన్ వార్తాపత్రిక జర్నలిస్టులు కలిసి చేసిన పత్రిక స్వేచ్ఛ సూత్రాల ప్రకటన. ప్రపంచ వ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను మూల్యాంకనం చేయడానికి మీడియాను వారి స్వాతంత్రం పై దాడుల నుండి రక్షించడానికి మరియు వారి వృత్తి సాధన ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళులు అర్పించ దానికి పత్రిక స్వేచ్ఛ యొక్క ప్రాథమిక సూత్రాలను జరుపుకుంటుంది. జర్నలిస్టులపై భౌతిక దాడులు జరగడం పై భావ స్వేచ్ఛ ఎక్కడుంది. జర్నలిజం అండర్ డిజిటల్ మీడియా.

### సమాచారం యొక్క ప్రజాప్రయోజనం :

భయం లేదా ఇది వృతం సమాచారాన్ని ప్రజా ప్రయోజనంగా భావించడం యొక్క ప్రాముఖ్యతపై దృష్టి పెడుతుంది మరియు జర్నలిజాన్ని బలోపేతం చేసే మార్గాలను అన్వేషిస్తుంది. మూడు కీలక అంశాలను హైలెట్ చేస్తుంది.



వార్తా మర్యాదల ఆర్థిక సాధ్యాలను నిర్దేశించే మార్గాలు ఇంటర్నెట్ కంపెనీల పారదర్శకత గురించి నిర్దేశించుకోవడానికి మెకానిజం, జర్నలిజాన్ని ప్రజాప్రయోజనంగా గుర్తించడానికి విలువైనదిగా గుర్తించడంలో ప్రజలకు సహాయపడే మీడియా ఇన్ఫర్మేషన్ లిటసి సామర్థ్యాలను బలోపేతం చేయటం. భయం లేదా అభిమానం లేని జర్నలిజం మీడియా మరియు సోషల్ మీడియా ఛానల్లో యునెస్కో ద్వారా గ్లోబల్ క్యాంపెయినింగ్ ప్రారంభించబడింది భయం లేకుండా ఫియర్ లేకుండా జర్నలిజం పై దృష్టి సారించింది.

కోవిడ్ 19 సందర్భంలో తప్పుడు సమాచారాన్ని పరిష్కరించడం. వెబినార్లు మరియు ఇతర డిజిటల్ ప్లాట్ఫాములలో ఫేస్బుక్ లైవ్ యూట్యూబ్ మరియు మైక్రోసాఫ్ట్ టీం ల ద్వారా ఆన్లైన్ చర్చలలో సహా వివిధ ఈవెంట్లు నిర్వహించ బడ్డాయి.

-మహిళలు మరియు పురుష జర్నలిస్టులు మీడియా కార్యకర్తల భద్రత

- రాజకీయం మరియు వాణిజ్య ప్రభావం లేని స్వతంత్ర వృత్తిపరమైన జర్నలిజం మీడియా యొక్క అన్ని అంశాలలో లింగ సమానత్వం.

- జర్నలిస్టులపై నేరాలను శిక్ష రహిత ను అంతం చేసే అంతర్జాతీయ దినోత్సవం ఉమ్మడి వేడుక అని మీకు తెలియజే స్తున్నాం.

### మీడియా ఫర్ డెమోక్రసీ

జర్నలిజం అండర్ ఎలక్షన్ ఇన్ టైప్స్ ఆఫ్ ఇన్ఫరేషన్ ఎన్నికల్లో మీడియా ఎదుర్కొనే సవాళ్లపై దృష్టి సారిస్తూ శాంతి సాయోధ్య ప్రక్రియలను మద్దతివ్వడంలో మీడియా సామర్థ్యం ప్రధాన కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యంలో జరుగుతుందని మీకు తెలియజేస్తున్నాం. ఆన్లైన్ పత్రికా స్వేచ్ఛను నిర్ధారించడం మీడియా ఎదుర్కొంటున్న సవాలను కూడా నిరూపిద్దాం. న్యాయబద్ధమైన పరిమ్మిలిత సమాజాలను అభివృద్ధి చేయడంలో మీడియా ప్రాముఖ్యమ్. జర్నలిస్టుల స్వేచ్ఛ దినోత్సవం అని పేరుకు మాత్రమే నిర్వహిస్తున్నాం.

# ఘనంగా భగత్‌సింగ్ 93వ వర్ధంతి




దేవరకద్ర ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన భగత్ సింగ్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కేవీపీస్ ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ ధైర్యంతో బ్రిటిష్ నన్ను చంపవచ్చు,కానీ వారు నా ఆలోచనలను చంపలేరని, వారు నా శరీరాన్ని దహించగలరని, నా ఆత్మను దహించలేరు అన్నాడు. భగత్ సింగ్, రవి అస్తమించని సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసి తమకు ఎదురు లేదంటున్న బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచి దేశమాత విముక్తి కోసం విజయం, వీరమరణం అంటూ యువతను ఉత్తేజపరిచి తప్పించుకునే మార్గాలు మిక్కుటంగా ఉన్నా పిరికితనం చూపక ధైర్యంగా పట్టుబడి ఉ రికొయ్యలను ముద్దాడిన మహోన్నత వ్యక్తి, మహోన్నత విప్లవకారుడు సర్దార్ భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ అనే పేరు వినగానే నరాల్లో నెత్తురు ఉడుకుతుంది. రోమాలు నిక్కబొడుచుకుంటాయి. స్వాతంత్ర్య ఉద్యమంలో రాజీలేని పోరాటం చేసిన భగత్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, డివైఎఫ్ఐ నాయకులు చిరంజీవి, చెన్నయ్య, కురుమన్న పరశురాములు, సిఐటియు నాయకులు విష్ణు, మనీ వర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశేక్ వెంకట్ రాములు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలస్వామి, శ్రీనివాసులు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలో 1,33,400 రూపాయలు, 86.83 లీటర్ల మద్యం సీజ్



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున శుక్రవారం రోజున వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా పోలీసులు వనపర్తి జిల్లా అన్ని పోలీస్‌స్టేషన్లో సిబ్బంది వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు రూ.80,900/- రూపాయలు, మదనాపూర్ పోలీస్ స్టేషన్ రైల్వే గేట్ దగ్గర రూ.52,500/- రూపాయలు అదేవిధంగా అమరచింత రూ.8850/- రూపాయలు, వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు 34.375 లీటర్ల మద్యం, రేవెల్లి పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు 24.095, చిన్నంబావి పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు 11.07, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు 8.450 మద్యం సీజ్ చేయడం జరిగిందని, వనపర్తి జిల్లా ఎస్పైలు తనిఖీలు నిర్వహిస్తుండగా మొత్తం పట్టుబడిన రూపాయలు /స్వాధీన పరుచుకున్న 1,33, 400/- రూపాయలు ఇట్టి రూపాయలకు ఎలాంటి ఆధారాలు లేనందున అక్రమంగా తరలిస్తున్న డబ్బులను స్వాధీన పరుచుకోనైనది. ఈరోజు జిల్లాలో మొత్తం రూపాయలు 1 లక్షల 33,400/- మద్యం 86.830 లీటర్లు స్వాధీనం చేసి సీజ్ చేసినట్లు ఎస్పీ రక్షిత మూర్తి తెలియచేశారు.




# 25 న సోమవారం హోలీ పండుగ జరుపుకోవాలి

- విశ్వహిందూ పరిషత్



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం స్థానిక భజరంగ్ దళ్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశం మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగను వేద పండితుల సూచన ప్రకారం ఆదివారం రోజు రాత్రి 11 గంటలలోపు కామ దహనం నిర్వహించుకుని, మరుసటి రోజు సోమవారం రోజు హోలీ పండుగ ఉత్సవాలు జరుపుకోవాలని, రసాయనాలతో కూడిన రంగులతో కాకుండా సాధారణమైన రంగులతో హోలీ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, బజరంగ్ దళ్ జిల్లా సహ ప్రముఖ్ వాకిటి రమేష్, ప్రఖండ ప్రముఖ్ పసుపుల భీమేష్, ప్రఖండ సహ ప్రముఖ్ రాహుల్, పట్టణ సహప్రముఖ్ రామాంజనేయులు, బాలరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ బిజెపి మండల కమిటి ఎన్నిక



టేక్మాల్, మార్చి 23(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు బిజెపి పార్టీ మండల కమిటీ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టేక్మాల్ బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గుప్తా, జిల్లా కార్యదర్శి నాయికోటి శామయ్య, ఫుల్ టైమర్ కృషి పండిట్ మాజీ మండల అధ్యక్షులు ఎల్లుపేట రాజు శివగౌడల సమక్షంలో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి సిద్ధిరాములు, రాములు ఉపాధ్యక్షులుగా కే.దుర్గయ్య, ఎం.అంబయ్య, వి.రాములు, శేఖర్ గౌడ్, కార్యదర్శులుగా మోహన్, చంద్రశేఖర్, బేతయ్య, లింగం, నాగరాజు కోశాధికారిగా దుర్గాప్రసాద్, యువ మోర్చా అధ్యక్షులుగా పవన్ కుమార్, దళిత మోర్చా అధ్యక్షులుగా శంకర్, బీసీ మోర్చా అధ్యక్షులుగా శేఖర్, కార్యవర్గ సభ్యులుగా అనిల్, శంకర్, శ్రీనివాస్, నాని, రమేష్ యాదవ్, సాయిరాం, కుమార్ సురేష్, ప్రభుకుమార్, ఆంజనేయులు, తదితరులను ఎన్నుకున్నారు.

# భువనగిరి పార్లమెంటు ఎన్నికల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా రాంజీ



రాజాపేట, మార్చి 23(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంటు ఎన్నికల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా మూడవత్ రాంజీ నాయక్ చౌహాన్ కి శనివారం గాంధీ భవన్ తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యా నాయక్ నియమించారు. ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే ఆదివాసి గిరిజనుల ఓట్లు 80% నుండి 90% కాంగ్రెస్ పార్టీకి వేశారని, రాహుల్ గాంధీ ని ప్రధానిగా చేయుటమే లక్ష్యంగా గిరిజన ఆదివాసి తండాలలో 90% ఓట్లు కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చేలాగా పనిచేస్తానని అన్నారు. తన పై నమ్మకంతో భువనగిరి పార్లమెంటు ఎన్నికల కోఆర్డినేటర్ గా నియమించినందుకు బెల్లయ్య నాయక్ కి, రోడ్లు భవనాలు మరియు సినిమా ఆటోగ్రాఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి ప్రభుత్వ చీఫ్ ఇఫ్ ఆలేరు శాసనసభ్యులు బిర్ల ఐలయ్య కి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మరియు భువనగిరి డిసిసి అధ్యక్షులు అండేం సంజీవ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విప్ ను కలిసిన పరిటాల రవి కుమార్ గౌడ్

- కూరెళ్ళలో పాపన్న విగ్రహం ఏర్పాటు
- నియోజకవర్గ సమస్యలపై చర్చ
- సానుకూలంగా స్పందించిన విప్ బీర్ల ఐలయ్య





భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను సర్దార్ పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ గుట్ట క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆత్మకూరు మండలంలోని కూరెళ్ళ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం హాజరు విషయం, బిసి ల రిజర్వేషన్ తో పాటు నియోజకవర్గంలోని పలు రకాల సమస్యలపై చర్చించారు. అనంతరం విప్ సానుకూలంగా స్పందించి అన్నింటికీ సహకరిస్తూ, సమస్యలు పరిష్కారం దిశగా పనులు చేపడుతానని హామీ ఇచ్చారు.

# నిరుపేద కుటుంబానికి కొండంత అండ...

- మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని హామీ
- రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం
- ప్రకటించిన ప్రముఖ వ్యాపారవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్
- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేతుల మీదుగా కుటుంబానికి అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తూ.

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జెల్ల అండాలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారంరాత్రి మరణించారు. ఈ విషయం గ్రామంలో యువకుల చేత ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ కి సమాచారం అందజేయగా, విషయం తెలిసిన వెంటనే కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చి వెంటనే రూ.10000/- రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించి, అందుబాటులో లేని కారణంగా వారికి పంపించి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దేపురి ఐలయ్య చేతుల మీదుగా మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భర్త గోగు సత్తయ్య యాదవ్ (జివస్), మాజీ సర్పంచ్‌లు గంపల రామ చంద్రారెడ్డి, రాపోలు బలరాం, కూనూరు రాజు, కడారి దేవుడు, రచ్చ ఆనంద్, జెల్ల యాదగిరి, జెల్ల శ్రీనివాస్, కందగట్ల రాహుల్, జెల్ల రఘురాములు,కోడి పాండు, బోడ్డుపల్లి లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ప్రదాతలకు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఘన నివాళి





నేరేడుచర్ల, మార్చి 23(తీన్మార్ న్యూస్): భారత స్వాతంత్ర పోరాట స్ఫూర్తి ప్రదాత లైన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు నేరేడుచర్ల మండల కేంద్రంలో ఘననివాళులు అర్పించారు.

మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పిఓ ఎల్ పార్టీ నాయకుడు వాస కరుణాకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం నూనూగు మీసాల యవ్వన దశలోనే ఉరి కొయ్యను ముద్దాడిన త్యాగశీలురు అని,ఆనాడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, అల్లూరి సీతారామరాజు సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు చేసిన వీరోచిత పోరాటం వల్లనే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, వారి త్యాగాలు అజరామరం అని వారి త్యాగాలను వారి బలిదానాలను స్మరించుకోవాలని ఆయన అన్నారు. ఎందరో త్యాగధనులు చేసిన అసమాన పోరాటాల వల్లనే దేశానికి స్వాతంత్రం సిద్ధించినప్పటికీ నేడు ఆ స్వాతంత్ర ఫలాలు పేద ప్రజల దరి చేరడం లేదని ప్రభుత్వ రంగ ఆస్తులన్నీ అంబానీ మరియు అధానీ లాంటి వారికి అప్పనంగా పాలకులు కట్టబెడుతున్నారని మతం పేరుతోపరిపాలన కొనసాగిస్తున్నారని ప్రజల మధ్య కులం పేరుతో మతం పేరుతో ప్రాంతాల పేరుతో అఘాధాలు సృష్టిస్తూ పాలకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని, అట్టడుగు వర్గాల ప్రజలను గుడుల చుట్టూ ప్రదర్శన చేపిస్తూ అగ్రవర్ణాల వారిని అసెంబ్లీ చుట్టూ పార్లమెంటు చుట్టూ తిప్పుతున్నారని, కాబట్టి చైతన్యవంతమైన యువత పాలకుల దుర్నీతిని ఎండగట్టి కుల రహిత మతరహిత సమసమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలని, అదే భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ లకిచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ప్రజా పందా మాస్ లైన్ నాయకుడు వాస పల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్, బెల్లంకొండ గోవిందు గౌడ్, కుంటి గొర్ల శ్రీకాంత్, మొగరాల శ్రీను, ఎర్ర నాగ శేఖర్, చిలక రాజు, జానయ్య, మన్నెం జగ్గారావు, సైదులు, బిక్షం, సత్తెమ్మ, పిఓఎల్ నాయకులు నాగమణి, ఫాతిమా, కృష్ణమ్మ, అరుణ్ బాయ్, సైదా వలి, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆరోగ్యవంతమైన పౌష్టిక ఆహారం అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి




ములుగు, మార్చి 23 (తీన్మార్ న్యూస్): అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యవంతమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి అన్నారు. శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పోషణ పక్వాడ ముగింపు ఉత్సవాలను ఐసిడిఎస్ అధికారి స్వర్ణలత లెనిన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ సంవత్సరం పోషణ అభియాన్ లో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమం మార్చి 9న నుంచి 23వ తారీకు వరకు నిర్వహించడం జరిగిందని దీనిలో భాగంగా చిరుధాన్యాలు, గుడ్లు, ఆకుకూరల వల్ల కలిగే లాభాలను స్థానిక అంగన్వాడి టీచర్స్ ద్వారా అందరికీ వివరించామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పోషణ ఆహారం లోపం ఉండకుండా చూడడం కోసం పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 640 అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పౌష్టిక ఆహారంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో బాలామృతంతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా వైద్య అధికారి అలేం అప్పయ్య, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి తూల రవి, జిల్లా మైనారిటీ అధికారి ప్రేమలత, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి
- జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



రాజపేట, మార్చి 23(తీన్మార్ న్యూస్): మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారులు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య వీధి దీపాల విషయంలో జాగ్రత్తలు వహించాలని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాజపేట మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. శనివారం రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల పదవీకాలం మిగడంతో ప్రత్యేక అధికారులతో, ఎంపీటీసీలతో మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులతో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.నాగవేణి, జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్, సూపరిండెంట్ హరిత దేవి లు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులుమాట్లాడగా ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజులు మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు కనీస అవసరాలైన తాగునీటి సమస్య పారిశుధ్యం వీధిదీపాలు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, బేగంపేట ఎంపీటీసీ లేగల శ్రీలత, రేణుకంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక,రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజులు మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేయని కూలీలకు హాజరు వేస్తూ కుమ్మక్కై నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, పనిచేస్తున్న కూలీలకు సరైన కూలీ డబ్బులు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డుపక్క పెరిగిన చెట్లను తొలగించాలని, రాజపేట బురుజుగోడ పరిధిలో చెట్లను తొలగించాలని తెలిపారు. ఏడు సంవత్సరాల క్రితం పాము కుంట గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన పిల్లర్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ స్థలాన్ని రక్షించాలని వినతి పత్రం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ వద్ద అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని ఎంపీటీసీ దాచేపల్లి రాజు కోరగా 24 గంటల్లో పోలీసుల సహకారంతో తప్పకుండా తొలగిస్తానని ఎంపీఓ దినకర్ హామీ ఇచ్చారు. విద్యుత్ కోతలు లేవని, సరఫరాలో అంతరాయం ఉన్న సమయంలో వినియోగదారుని కోరిక మేరకు కొద్ది సమయం విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుందని ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారిని మాధవి మాట్లాడుతూ మండలంలో 413 ఎకరాల వరి పంట నీటి సరఫరా లేక ఎండిపోయాయని తెలిపారు. బేగంపేటలో బీబీకే పనితీరు అసంతృప్తిగా ఉందని ఎంపీటీసీ ఆరోపించారు. జూన్ 4వ, తేదీ వరకు ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ఇదే చివరి జనరల్ బాడీ సమావేశంగా భావించి పలువురు ఎంపీటీసీలు మాట్లాడారు. అధికారులు గత టిఆర్ఎస్ అధికార పార్టీ అభివృద్ధి విషయంలో సహకరించలేదని రేణిగుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ అన్నారు. కొందరు శాఖల అధికారులు రాకపోవడం మరికొందరు నివేదికలు సమర్పించకపోవడం పట్ల ఎంపీడీవో నాగవేణి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దాచేపల్లి రాజు, బుడిగ రేణుక పెంటయ్య గౌడ్ లేగల శ్రీలత, ఎర్రోళ్ల స్వరూప, కారుపల్లి సుమలత, ఎడ్ల నరేష్ రెడ్డి, ఏవో మాధవి, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచంద్రరావు, అంగన్వాడి సూపర్వైజర్లు అండాలు రమణకుమారి, విద్యుత్తు ఏఈ చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ ఏఈ చంద్రారెడ్డి, ఈజీఎస్ కరుణాకర్, ఏపిఎం నరసింహ, ఎంపీఓ దినకర్, ఆర్ఐ సలీం, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు డిగ్రీ కాలేజీలో భగత్ సింగ్ 93 వర్ధంతి

- నిర్వహించిన ఎస్ఎఫ్ఐ







ఆత్మకూర్, మార్చి 23(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాఘవ పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి ఎస్ఎఫ్ఐ మాజీ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులో ఈ దేశం కోసం తన ప్రాణాలు త్యాగం చేశారు లెనిన్, మార్క్స్ రచనలను, మార్క్సిస్టు సాహిత్యాన్ని చదువుతూ రష్యా విప్లవాన్ని, ఫ్రెంచ్ విప్లవాన్ని అధ్యయనం చేస్తూ అతి చిన్న వయస్సులోనే పెట్టుబడిదారీ సమాజాన్ని దాని దోపిడీ పద్ధతులను పూర్తిగా తెలుసుకు న్నాడు. ఈ స్ఫూర్తితో యువతరం, విద్యార్థులు చైతన్యవంతులై భగత్‌సింగ్ ఆశయ సాధనకై విద్యార్థులు యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల నాయకులు రమేష్, బాను, ప్రణయ్, అశోక్,సాయి,మణికంఠ,రాకేష్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పాముకుంట గ్రామపంచాయతీ స్థలాన్ని కాపాడి, దోషులపై చర్యలు తీసుకోవాలి

- మండల ప్రజా ప్రతినిధులు అధికారులకు వినతి పత్రం అందజేత



రాజాపేట, మార్చి 23(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, పాముకుంట గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ కట్టడాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అట్టి స్థలాన్ని కాపాడాలని కోరుతూ శనివారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఎంపీడీవో నాగవేణి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్ లకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన కట్టడాన్ని కూల్చివేసిన వారిపై కేసులు నమోదు చేయాలని, గ్రామపంచాయతీ స్థలాన్ని రక్షించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేసున్నట్లు హెచ్చరించారు.

# మహనీయుల విగ్రహాల కోసం ఎమ్మెల్యేకు వినతి



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురూ, సుఖదేవ్ లాంటి మహనీయుల విగ్రహాల ఏర్పాటు కోసం ప్రభుత్వం తరుపున స్థలాన్ని కేటాయించాలని హిందూ వాహిని నేతలు కోరారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ వాహిని కార్యకర్తలు ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మన్నె రాములు



రాజాపేట, మార్చి 23(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన మన్నె రాములు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితుల య్యారు. శనివారం ఘట్కేసర్ ఎన్ఎఫ్సీ నగర్ లో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ ప్రకటన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పాల నర్సింగరావు, జిల్లా నాయకులు గుర్రం నరసింహులు మండల నాయకులు మన్నె యాదగిరి, మీసాల జగన్, మూల పెంటయ్య, మన్నే మల్లేశం, మేదరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. మాలల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని పదవికి ప్రత్యేక గుర్తింపు తెస్తానని ఎంపిక కు సహకరించిన వారికి ప్రత్యేకంగా మన్నె రాములు కృతజ్ఞతలు చెప్పారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**- సరైన పత్రాలు లేని 38 వాహనాలు స్వాధీనం**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి, ఐపిఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ జే. వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో, వనపర్తి జిల్లా, అమరచింత పట్టణమునందు బీసీ కాలనీ ఏరియాలో శనివారం సాయంకాలం సమయంలో 52 పోలీస్ సిబ్బంది తో కలసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్థానిక ప్రజలతో మట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజల లో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ గారి ఉద్దేశ్యం తోనే ఈ యొక్క






కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాల కొరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత పోలీస్ స్టేషన్, బీసీ కాలనీ పరిధిలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 38 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. అందులో నంబర్ ప్లేట్ లేని వాహనాలు 10 త్రిబుల్ రైడింగ్ 04 ఎలాంటి పత్రాలు లేని వాహనాలు 23 అదేవిధంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్సి, ఇన్సూరెన్స్, మైనార్లకు వాహనాలు ఇవ్వవద్దని, త్రిబుల్ రైడింగ్ వెళ్లవద్దని, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడం తో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమా%శీ% తరుచుగా నిర్వహిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా, గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని అదేవిధంగా ఈ మధ్యలో (వెక్ )అప్ ద్వారా ప్రజలు మోసపోతున్నారని అటువంటి ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్లు నమోదు అని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్క కాలనీలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డీఎస్పీ గారు సూచించారు. ఈ యొక్క కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అమరచింత ఎస్సై, ఆత్మకూరు ఎస్సై, కొత్తకోట సర్కిల్ ఎస్సైలు, ఏ స్ఐ లు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ , హెూమ్ గార్డ్స్ పాల్గొన్నారు.



# భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 23(తీన్మార్ న్యూస్): స్వతంత్ర పోరాటయోధుడు భగత్సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి శాసనసభ్యులు మేఘారెడ్డి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళ.. ఓవర్‌లోడ్ అయిందని మహిళలను బస్సు నుంచి దింపేసిన కండక్టర్

**ఓవర్‌లోడ్ పేరిట దారి మధ్యలో వదిలేసిన వైనం ఇబ్బందులుపడ్డ పది మంది మహిళలు**

జగిత్యాల : రాత్రి వేళ బస్సెక్కిన ఓ పదిమంది మహిళలను ఆర్టీసీ కండక్టర్ ఓవర్ లోడ్ పేరిట నిర్ధాక్షిణ్యంగా దారి మధ్యలో వదిలి వెళ్లాడు. ఈ ఘటన గురువారం రాత్రి జగిత్యాలలో చోటుచేసుకున్నది. జగిత్యాల నుంచి ధర్మారం వెళ్లే ఆర్టీసీ బస్సు రాత్రి 8 గంటలకు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి బయలుదేరింది. బస్సు ఓవర్ లోడ్ అయిందని, టికెట్లు ఇచ్చే మెషీన్‌లో చార్జింగ్ లేదని, మెషీన్ నుంచి టికెట్లు రావడం లేదన్న సాకుతూ రూరల్ మండలంలోని తిమ్మాపూర్ శివారులో గల నల్లగుట్ట వద్ద పదిమంది మహిళలను కండక్టర్ దింపేశాడు. దీంతో మహిళా ప్రయాణికులు ముందుకు, వెనక్కి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో తిమ్మాపూర్ క్రాస్ రోడ్డులోని గ్రామస్థులు ధర్మారం వైపు వెళ్తున్న చివరి బస్సును ఆపి వారిని ఎక్కించారు. ఆ బస్సులోనూ ఓవర్‌లోడ్ ఉన్నదని కండకర్టర్ చెప్పగా, గ్రామస్థులు బతిమిలాడి బస్సు ఎక్కించి మహిళలను గమ్య స్థానాలకు దించాలని వేడుకున్నారు.

# పెండ్లి డబ్బుకూ ఆధారాలు తప్పనిసరి

**- సీఈవో వికాస్‌రాజ్**

**- 50 వేలకు మించి నగదు ఉంటే పత్రాలుండాల్సిందే**

**- 190 రకాల ఎన్నికల మెటీరియల్ పంపిణీ షురూ**

**- 27 రకాల సాఫ్ట్‌వేర్, యాప్‌లను వినియోగిస్తున్నాం**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నదని చెప్పారు. వేసవిలో పెళ్లిళ్లు ఉన్నాయని, పెళ్లి కొనుగోళ్లు జరిపేవాళ్లు నగదుకు సంబంధించిన ఆధారాలు, పత్రాలను వెంట తీసుకెళ్లాలని సూచించారు. పెళ్లిళ్లకు ప్రత్యేకంగా ఎన్నికల కోడ్‌ను సడలించే అవకాశం లేదని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గురువారం 'నమస్తే తెలంగాణ'కు వికాస్‌రాజ్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పెండ్లి బట్టలు, బంగారం కొనుగోళ్లకు డబ్బులు ఎలా తీసుకెళ్లాలి? ఎన్నికల కోడ్ నేపథ్యంలో నగదుతో వెళ్లేట ప్పుడు ప్రతిఒక్కరూ తగిన ఆధారాలను, పత్రాలను వెంట తీసుకెళ్లడం మంచిది. ఎన్నికలకు సంబంధంలేని డబ్బులు అయితే జిల్లా స్థాయిలోని గ్రీవెన్స్ సెల్స్ యాక్టివేట్ అయ్యాయి. ఆ కమిటీల దగ్గర ఆధారాలు చూపితే ఆ డబ్బులను తిరిగి ఇస్తారు. పెళ్లిళ్లు, ఫంక్షన్లు, దుస్తులు, బంగారం కొనుగోళ్లు వంటి డబ్బులకు ఆధారాలను తీసుకెళ్లాలి. కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు కోడ్ ఉంటుంది. కోడ్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సిందే. వేసవి దృష్ట్యా పోలింగ్ సమయాన్ని పొడిగించే అవకాశం లేదు. గతంలో ఎన్నడూ పోలింగ్ సమయాన్ని పెంచలేదు. ఈ సారి కూడా పెంచం.

ఎన్ని రకాల మెటీరియల్స్ అవసరం?

ఎన్నికల నిర్వహణకు 190 రకాల మెటీరియల్స్ అవసరం ఉంటుంది. అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడానికి కేంద్ర ఎన్నికల సంఘం 27 రకాల సాఫ్ట్‌వేర్లను రూ పొందించింది. వీటన్నంటిని ఉ



పయోగించి ఎన్నికల నిర్వహణ మరింత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఉండే విధంగా చేస్తు న్నాం. కేవీసీ, ఓటర్ టర్న్ అవుట్, ఎక్స్‌పెండిచర్ యాప్, సువిధ పోర్టల్ ఇలా అనేక రకాలుగా ఐటీని వినియోగిస్తున్నాం.

పోలింగ్ సిబ్బంది గుర్తింపు ప్రక్రియ ఎంత వరకు వచ్చింది?

ఎన్నికల ఏర్పాట్లలో పోలింగ్ సిబ్బంది గుర్తింపు ప్రధాన ప్రక్రియ. రాష్ట్రంలో ఇప్పటికే ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర సిబ్బందిని గుర్తించాం. వీరు 1.85 లక్షల మంది అవసరమవుతారని అంచనా వేశాం. వారందరనీ గుర్తించాం. వీరికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రక్రియ దగ్గరికి వచ్చాక వీరికి శిక్షణ ఇస్తాం. వీరికి శిక్షణ ఇచ్చే సమయంలో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫా రం ఇస్తాం. వారు ఎక్కడ ఓటు వేస్తారో అందు లో ఆప్షన్ ఇస్తాం. వారికి ఓటు ఉన్న నియోజకవర్గంలో ఓటు వేస్తారా లేక పనిచేసే దగ్గర ఓటు వేస్తారా అనేది వారికి ఆప్షన్‌గా ఇస్తాం. దీని కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను కేంద్ర ఎన్నికల సంఘం తయారు చేసింది. గతంలో వారి కి ఓటు ఉన్న నియోజకవర్గంలోని ఫెసిలిటేషన్ సెంటర్ దగ్గర మాత్రమే ఓటు వేసే అవకాశం ఉండేది కానీ ఇప్పుడు రెండు ఆప్షన్లు ఇస్తు న్నాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో లాగా కాకుండా ఉద్యోగులకు కొంత వెసులుబాటు ఉండేలా నిర్ణయం తీసుకున్నాం.

# పెంబర్తి గురుకులంలో ఫుడ్ పాయిజన్

**ఎనిమిది మంది విద్యార్థినులకు అస్వస్థత**

జనగామ రూరల్: జనగామ జిల్లా కేంద్రం సమీపంలోని పెంబర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఎనిమిది మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు.

సాయంత్రం సుమారు 600 మంది విద్యార్థినులు వంకాయ, సాంబారు, పెరుగుతో భోజనం చేశారు.

అందులో ఐదుగురికి వాంతులు కావడంతోపాటు కడుపు నొప్పితో బాధపడుతుండటంతో సుమారు 7:30 గంటలకు జనగామలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ఇంతలోనే మరో ముగ్గురికి కూడా అలాగే కావడంతో వారిని పసరమడ్ల మాతాశిశు దవాఖానకు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారి



ఆరోగ్యం కొంత నిలకడగా ఉన్నట్టు తెలిపారు. ఆహారం కలుషితం కావడంతోనే ఇలా జరిగిందని పేర్కొన్నారు.

# ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్ల బతుకులు దుర్భరం

**- ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ**

**- కొత్తగూడెం చేరుకున్న 'ఆటో బతుకుల' ప్రచార రథయాత్ర**

కొత్తగూడెం అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల బతుకులు దుర్భరంగా మారాయని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై బెల్లంపల్లికి చెందిన రవికుమార్ 'ఆటో బతుకులు' అనే అంశంపై వంద ఎపిసోడ్‌లతో సీరియల్ తీస్తున్న నేపథ్యంలో బెల్లంపల్లి నుంచి సీరియల్ యూనిట్ సభ్యులు గురువారం కొత్తగూడెం చేరుకున్నారు. వారికి తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (టీఏడీయూ) నాయకులు స్వాగతం పలికారు.

కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలు



ఎదుర్కొంటున్న, అనుభవిస్తున్న బాధల గురించి యూనిట్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా 'ఆటో బతుకులు' సీరియల్ హీరో రవికుమార్ మాట్లాడుతూ.. ప్ర భుత్వ నిర్ణయంతో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న తమ బతుకులు రోడ్డు న పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశా రు. తమ బాధలను కళ్లకు కట్టినట్టు చూపించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సమస్యలపై వంద ఎపిసోడ్‌లతో కార్యక్రమాలను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.

# జనావాసాల మధ్య మద్యం షాపులా?

**విద్యార్థిని పిటిషన్‌పై ప్రభుత్వానికి హైకోర్టు తాఖీదులు**

హైదరాబాద్: హైదరాబాద్, హయత్‌నగర్ నుంచి సాహెబ్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై జనావాసాల మధ్య మద్యం షాపునకు ఎలా అనుమతించారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. సాయి యువ బార్‌అండ్ రెస్టారెంట్ ఏర్పాటుపై ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు ఎక్సైజ్, హోంశాఖల ముఖ్యకార్యదర్శులు, జీహెచ్ఎంసీ, ఎక్సైజ్‌శాఖ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాచకొండ పోలీస్ కమిషనర్, హయత్‌నగర్ ఎస్‌హెచ్‌ఓలు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తమ కాలనీలో నివాసాల మధ్య ప్రధాన రహదారిపై బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇవ్వడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటూ ఆరో తరగతి విద్యార్థిని ఆర్ వైష్ణవి రాసిన లేఖను హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ పిల్‌ను



చీఫ్‌జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌తో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. సదరు బార్‌కు సుమారు 70 మీటర్ల దూరంలోనే పలు పాఠశాలలు, కాలేజీలు ఉన్నాయని, విద్యార్థులు ఇండ్లకు వెళ్లేప్పుడు ఇబ్బందిగా ఉందని, కోచింగ్‌కు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు ఒంటరిగా వెళ్లాల్సివస్తున్నదని ఆ బాలిక వివరించింది. ఈ కేసు విచారణ నాలుగు వారాలకు వాయిదా పడింది.

# కాసులు కురిపిస్తున్న చికెన్ వేస్ట్ దందా

**- చేపలకు మేతగా వ్యర్థాలు- కాలుష్యంలో నీలి సంపద**

**- బీఆర్ఎస్ హయాంలో లైసెన్సు**


**- మహబూబ్నగర్ నుంచి గద్వాలకు చికెన్ వేస్టేజ్**

**- గద్వాల నుంచి మహబూబ్నగర్కు చేపలు**

మహబూబ్నగర్ : చేప భోజనం రుచించని వారు ఉండరు. ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు సైతం సలహా ఇస్తుంటారు. కొవ్వులేని ఆహార పదార్థంగా చేపల మాంసాన్ని ప్రతి ఒక్కరూ తినాలని డాక్టర్లు సూచిస్తారు. చెరువులు, రిజర్వాయర్లలో పెరిగే చేపలు అత్యంత రుచికరంగా ఉంటాయి. అయితే, అదంతా గతం.. ఇప్పుడు మొత్తం చెరువులు చికెన్ వ్యర్థాలతో నిండిపోతున్నాయి. గద్వాల, అలంపూర్ ఇటిక్యాల ప్రాంతాల చెరువులలో చేపలకు ఆహారంగా చికెన్ నుంచి తీసిన వ్యర్థ పదార్థాలను వేస్తున్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని వివిధ చికెన్ సెంటర్లలో నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి గద్వాల పరివాహక ప్రాంతంలోని చెరువుల్లో కలుపుతున్నారు. దీనంతటికీ ఆయా రాజకీయ పార్టీల నేతల కక్కుర్తే కారణం.

అవి తిన్న చేపలను మనుషుల తినడం వల్ల క్యాన్సర్కు దారితీస్తుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు, నాయకులు ఆదాయమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. చికెన్ వ్యర్థాలను చేపల చెరువుల్లో వేయడానికి కాంట్రాక్ట లైసెన్సులు జారీ చేసి లక్షలు ఆదాయం పొందుతున్నారు. నూతన మున్సిపల్ చట్టం 2019 ప్రకారం.. ఇండ్లు, దుకాణాలు, రెస్టారెంట్ల నుంచి చెత్తను శాస్త్రీయ పద్ధతిలో డిస్పోసల్ చేయాలి. వ్యర్థాలను ధ్వంసం చేయడం పురపాలక సంఘం యొక్క బాధ్యత. పై నిబంధనలను అనుసరించి గతంలో మాజీ మంత్రి, మున్సిపల్ చైర్మెన్ ఆదేశాలానుసారం పట్టణంలో వెలువడే చికెన్ వ్యర్థాలను తరలించేందుకు సీడీఎంఏ అనుసరించి ఎండార్స్మెంట్ చేసి శాస్త్రీయ పద్ధతితో డిస్పోసల్ చేసేందుకు ఒక



లైసెన్స్ హోల్డర్కు అనుమతిచ్చారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా ఆ లైసెన్స్ హోల్డర్ చికెన్ వ్యర్థాలను తరలించడానికి గద్వాల చేపల వ్యాపారికి సబ్ లీజుకు ఇచ్చారు. అందుకు నెలకు రూ.రెండు లక్షలు సదరు లైసెన్స్ హోల్డర్కు ఇస్తున్నట్టు సమాచారం. చెరువుల్లో ఆ వ్యర్థాలను వేయడానికి అటు చెరువుల కాంట్రాక్టర్లు, ఇటు దుకాణాదారులతో మాట్లాడుకున్నారు. చికెన్ షాపులకు నెలకు 20 నుంచి 50 వేల రూపాయలు చెల్లిస్తున్నట్టు తెలిసింది.

ఆ వ్యర్థాలను తిన్న చేపలు వేగంగా బరువు పెరుగుతున్నాయి. ఆ చేపలే గద్వాల నుంచి మహబూబ్నగర్కు వస్తున్నాయి. వాటిని తినే వారు అనారోగ్యాలకు గురవుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. అయితే, ఆ లైసెన్స్ గడువు మార్చి వరకు ఉండగా.. దాని కోసం కాంగ్రెస్ నాయకులు మూడు నెలలుగా ఎవరి ప్రయత్నాలు వాళ్ళు ముమ్మరం చేస్తున్నారని సమాచారం. కాగా, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్ ఈ విషయంలో చొరవ చూపి పాత లైసెన్సు రద్దు చేశారు. శాస్త్రీయ పద్ధతిలో శుద్ధిచేసి ఎరువు తయారు చేసే వారికే లైసెన్సులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చికెన్ వ్యర్థ పదార్థాల కోసం విధివిధానాలు ఏమీ లేవు

చేపల చెరువులో చికెన్ వ్యర్థ పదార్థాలను వదులుతున్నారనేది మా దృష్టికి వచ్చింది. ఇలాంటి పదార్థాలు ఆహారంగా తీసుకున్న చేపలను తినడం అనారోగ్యమే. ఇలాంటి వ్యర్థాలను నియంత్రించాలనే విధివిధానాలు ప్రభుత్వం నుంచి మాకు ఏమీ రాలేదు. అయినప్పటికీ మా దృష్టికి రాగానే నియంత్రించేందుకు కృషి చేస్తున్నాం.

# కేయూ పోలీస్ స్టేషన్‌లో సీఐపై పోక్సో కేసు నమోదు



వరంగల్ : కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారి పై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు అధికారక సమాచారం. 2022లో కేయూలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో సదురు అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది. ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనంతరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన సదురు అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే అని చెప్పారు. కేయూ పీఎస్‌లో కేసు నమోదు అయిందని, కస్టడీలో ఉన్నాడని చెప్పారు. రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

# తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన చిన్నారి..

## అధికారుల నిర్లక్ష్యంతో అందని రైతుబీమా

### 25 రోజులైనా చేతికందని ధ్రువీకరణ పత్రం రైతుబీమా కోసం అనాథ చిన్నారి ఎదురుచూపులు



గంభీరావుపేట: ఇప్పటికే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ చిన్నారికి అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు బీమా అందుకోవడంలో మరింత జాప్యమవుతున్నది.

తండ్రి మరణించి 25 రోజులైనా మరణ ధ్రువీకరణ పత్రం అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నది.

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కోళ్లమద్దికి చెందిన ఎనిమిదేండ్ల జాలిగం అర్పిత పుట్టిన కొద్ది రోజులకే తల్లి మరణించగా, గత నెల 26న తండ్రి శంకర్ అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఆ చిన్నారి అనాథగా మారింది. తండ్రి పేరిట ఎకరం వ్యవసాయ భూమి ఉండగా, రూ.5 లక్షల రైతు బీమా మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు అర్పితకు సూచించారు.

మాజీ సర్పంచ్ కేశవరావు చొరవ తీసుకుని గత నెల 27న మరణ ధ్రువీకరణ పత్రం కోసం పంచాయతీ అధికారులకు సమాచారం అందించారు. 25 రోజులైనా మరణ ధ్రువీకరణ పత్రం చేతికి రాకపోవడంతో చిన్నారి అర్పితకు రైతు బీమా మంజూరు కావడంలో జాప్యం జరుగుతున్నది. డెత్ సర్టిఫికెట్ ఇస్తేనే బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. దీంతో చిన్నారి దిక్కుతోచని స్థితిలో పడగా, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా డిజిటల్ సైన్ కావడంలో ఇబ్బంది తలెత్తడం వల్లే ఆలస్యమవుతున్నదని తెలిపారు.

# బరాజ్‌ల డిజైన్లు ఇవ్వండి

- మార్గదర్శకాలను పాటించారా?
- సీడీవోకు ఎన్‌డీఎస్‌ఏ ప్రశ్నలు
- రెండో రోజూ విచారణ.. వివిధ విభాగాలతో భేటీ



హైదరాబాద్: మేడిగడ్డతోపాటు, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు సంబంధించిన డిజైన్లను సీడీవోనే రూపొందించారా?

ఎవరి ప్రమేయమైనా ఉందా? సీడబ్ల్యూసీ మార్గదర్శకాలను పాటించారా? షీట్ ఫైల్స్, సీకెంట్ ఫైల్స్‌ను వాడాలని ఎవరు నిర్ధారించారు? ఎలాంటి లోపాలను గుర్తించారు? అంటూ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ అధికారుల(సీడీవో)ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణులు ప్రశ్నించారు.

మేడిగడ్డ బరాజ్ కుంగుబాటుతోపాటు, మిగిలిన రెండు బరాజ్‌లలో సాంకేతిక సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన పునరుద్ధరణ చర్యలపై సిఫారసు చేసేందుకు నియమించిన చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ చేపట్టిన విచారణ గురువారం సైతం కొనసాగింది. ఎన్‌డీఎస్‌ఏ బృందం జలసౌధలో తొలుత సీడీవో అధికారులతో భేటీ అయింది. బరాజ్‌ల నిర్మాణ సమయంలో సీడీవోలో పనిచేసిన ఎస్ఈలు, డీఈఈలపై ప్రశ్నల వర్షం కురిపించింది.

ప్రతి బరాజ్ డిశ్చార్జి కెపాసిటీ, ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో పరిమాణం, మేడిగడ్డకు సంబంధించి షీట్ ఫైల్స్‌ను ఎందుకు వాడలేదు? అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లలో తేడాలు ఎందుకున్నాయి? తదితర అంశాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లను తామే రూపొందించామని, మేడిగడ్డ బరాజ్ డిజైన్‌ను మాత్రం నిర్మాణ ఏజెన్సీనే రూపొందించిందని సీడీవో అధికారులు వెల్లడించినట్టు తెలిసింది.


బరాజ్‌లకు సంబంధించిన ఒరిజనల్ డిజైన్లను అందజేయాలని ఎన్‌డీఎస్‌ఏ కోరగా, వాటిని విజిలెన్స్ అధికారులు తీసుకెళ్లారని బదులిచ్చినట్టు తెలిసింది. విచారణ అనంతరం డిజైన్లకు సంబంధించి సీడబ్ల్యూసీ మార్గదర్శకాలను పాటించారా? నిర్వహించిన పరీక్షలు? డిజైన్ల రూపకల్పనలో పరిగణనలోకి తీసుకున్న అంశాలు, టెక్నో ఎకనామిక్ రేషియో తదితరమైన 9 సాంకేతిక అంశాలకు సంబంధించిన ఒక ప్రశ్నావళిని సీడీవో అధికారులకు అందజేశారు. ఆయా అంశాలకు సంబంధించిన సమగ్ర వివరాలను, డిజైన్లను అదే నిర్దేశిత ఫార్మాట్‌లో అందజేయాలని ఆదేశించారు.

**ఓఅండ్ఎం నివేదికలివ్వండి..?**

ఎన్‌డీఎస్‌ఏ బృందం ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మూడు బరాజ్‌లకు సంబంధించి అనేక అంశాలను అడిగి తెలుసుకున్నది. ఓఅండ్ఎంకు సంబంధించిన రికార్డులను అందజేయాలని అధికారులను ఆదేశించింది. ముఖ్యంగా 2019లో మేడిగడ్డ బరాజ్ వద్ద గుర్తించిన సమస్యలపై ఎక్కువగా వివరాలను సేకరించినట్టు సమాచారం.

# విమాన ప్రయాణికులే టార్గెట్.. భయపెట్టి మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు

### అప్రమత్తంగా ఉండాలన్న పోలీసులు



హైదరాబాద్: గోవా విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు వచ్చేందుకు ఫ్లైట్ కోసం సూర్య వేచిచూస్తున్నాడు.

'సర్.. వేము ముంబైలోని ఫెడెక్స్ కొరియర్ నుంచి మాట్లాడుతున్నాం.. మీ పార్సిల్ రిటర్న్ అయ్యింది.. అందులో ఏదో అనుమానాస్పద వస్తువు ఉందేమోనని ముంబై పోలీసులకు సమాచారం ఇచ్చాం.

వాళ్లు కేసు నమోదు చేశారు. మీతో ఎస్ఐ మాట్లాడుతారట' అని చెప్పి ఫోన్ పెట్టేశారు. తర్వాత మళ్లీ ఇంకో వ్యక్తి ఫోన్ చేసి హలో.. నేను ఎస్ఐని మాట్లాడుతున్నాను.. మీ పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయి.. మీ ఆధార్ నంబర్ ఎంత.. అడ్రస్ ఎక్కడ.. అని అడిగాడు. ఇదంతా విన్న సూర్య అమ్మో ఇదేదో సైబర్ మోసంలా ఉన్నదని గ్రహించి నాది హైదరాబాద్.. కేసు నమోదైతే హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ చేయండి.. ఆధార్ నంబర్, అడ్రస్ చెప్పను అని కరాఖండిగా చెప్పేశాడు.

అనంతరం హైదరాబాద్ చేరుకున్నాక సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇది సైబర్ నేరగాళ్ల పనే అని గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఫెడెక్స్ తరహా మోసాలు బాగా పెరిగిపోయాయని పోలీసులు చెప్పారు. ముఖ్యంగా విమానప్రయాణికులే లక్ష్యంగా ఈ మోసాలు జరుగుతున్నాయని వెల్లడించారు. విమాన ప్రయాణికులు తమ ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో పెడుతుండటంతో సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి ఈ తరహా మోసాలకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

పెరుగుతున్న నేరాలు

ఫెడెక్స్‌లాంటి నేరాలకు సంబంధించి 2022లో 64 కేసులు నమోదు కాగా.. 2023లో 645 కేసులు నమోదయ్యాయి. 2022 నుంచి 2024 జనవరి వరకు నమోదైన అన్ని కేసుల్లో నేరగాళ్లు రూ.18 కోట్లకుపైగా దోచుకున్నారు. ఇలాంటి నేరాల పట్ల విమాన ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి.

# మామూళ్లు ఇవ్వలేదని బట్టలూడదీసి.. ఇసుకలారీ డ్రైవర్‌పై ఇద్దరు కానిస్టేబుళ్ల అరాచకం

### కేసముద్రం సెంటర్‌లో బట్టలూడదీసి దాడి




కేసముద్రం: ఇసుకలారీ డ్రైవర్‌పై ఇద్దరు కానిస్టేబుళ్లు దౌర్జన్యం చేశారు. కేసముద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో బట్టలూడదీసి దాడి చేశారు. కానిస్టేబుళ్లు దాడి చేస్తుండగా చెడ్డి మాత్రమే ఉన్న డ్రైవర్ ఫొటో వైరల్ కావడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గోదావరి నుంచి ఇసుకలారీలు మహబూబాబాద్ జిల్లా కేసముద్రానికి వస్తాయి. నిబంధనల ప్రకారం12 టైర్లు కలిగి ఉన్న లారీలో 27 టన్నులు, 14 టైర్లు కలిగి ఉన్న లారీలో 29 టన్నులు, 16 టైర్లు కలిగి ఉన్న లారీలో 40 టన్నుల ఇసుక తీసుకురావాల్సి ఉంటుంది. అయితే లారీ డ్రైవర్లు కొంత మంది లారీలో అధికంగా ఇసుకను తీసుకువస్తుంటారు. ఈ నెపంతో కొందరు కానిస్టేబుళ్లు ఇసుక లారీలను నిలిపి పరిమితికి మించి ఇసుక తీసుకువస్తున్నారనే నెపంతో మామూళ్లు వసూళ్లు చేస్తుంటారని ఆరోపణలు ఉన్నాయి. అయితే మహబూబాబాద్‌లో ఇల్లు కట్టుకుంటున్న ఓ కానిస్టేబుల్, వారం రోజుల క్రితం సదరు లారీ డ్రైవర్‌ను ఇసుక అడిగినట్లు సమాచారం. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరుగగా లారీ డ్రైవర్‌ను ఇద్దరు కానిస్టేబుళ్లు బట్టలూడదీసి దాడికి పాల్పడినట్లు ప్రచారం జరుగుతోంది. మామూళ్లు, ఇసుక ఇవ్వలేదనే నెపంతోనే నడిసెంటర్‌లో బట్టలూడదీసి దౌర్జన్యం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఫొటో వైరల్ కావడంతో పెట్రోలింగ్ సమయంలో డ్రైవర్ లారీని ఆపనందుకే కానిస్టేబుళ్లు వెంబడించి పట్టుకున్నట్లు చెబుతున్నారు. ఈ విషయంపై ఎస్సై వంశీధర్‌ని వివరణ కోరగా ఈ ఘటన తన దృష్టికి వచ్చిందని, విచారణ చేసి పైఅధికారులకు నివేదిక అందించినట్లు తెలిపారు.

# మూడోసారీ ఆడబిడ్డే పుట్టిందని చేన్లో పడేసిన తల్లి..

### మంచిర్యాల జిల్లాలో విషాదకర ఘటన



కన్నెపల్లి : మగబిడ్డ కావాలని ఎదురు చూసిన ఓ మహిళకు మూడోసారీ ఆడ బిడ్డే పుట్టడంతో గ్రామ శివారులో పడేసింది.

విషాదకరమైన ఈ ఘటన మంచిర్యాల జిల్లా భీమిని మండలం కేస్లాపూర్‌లో చోటుచేసుకున్నది. కేస్లాపూర్‌కు చెందిన గంగక్కకు ఇద్దరు కూతుళ్లుండగా, పెద్ద కూతురికి వివాహమైంది. రెండో కూతురు పెళ్లీడుకొచ్చింది. మగ శిశువు కోసం ఎదురుచూసి మరోసారి గర్భందాల్చింది.

మూడోకాన్పులోనూ ఆడ శిశువు జన్మించడంతో తీవ్ర ఆవేదనకు గురైంది. పెండ్లయిన కూతురుండగా, మళ్లీ గర్భం దాల్చడం అవమానకరంగా భావించి.. అప్పుడే పుట్టిన శిశువును గ్రామ శివారులోని చేలల్లో పడేసి ఉంటుందని గ్రామస్థులు అనుమానిస్తున్నారు. గురువారం శిశువు మృతదేహాన్ని కుక్కలు గ్రామం దగ్గరికి లాక్కొని రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై విజయ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. విచారణ నిమిత్తం గంగక్కను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

# హెచ్‌ఎండీఏలో కృష్ణకుమార్ లీలలు

### టీడీఆర్ మోసాలపై ఏసీబీ నజర్




హైదరాబాద్ : హెచ్‌ఎండీఏలో అవినీతి జలగలపై ఏసీబీ ఫోకస్ పెట్టింది. సంచలనం సృష్టించిన శివబాలకృష్ణ వ్యవహారం విచారణ చేపడుతుండగానే అదే విభాగంలో మరో అధికారి లీలలు వెలుగులోకి వచ్చాయి. ట్రాన్స్‌ఫరెబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) పేరుతో హెచ్‌ఎండీఏ టౌన్‌ప్లానింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ బీవీ కృష్ణకుమార్ భారీ మోసాలకు పాల్పడినట్లు ఏసీబీ గుర్తించింది. అతని చర్యల వల్ల ప్రభుత్వానికి ఏకంగా రూ.3,800 కోట్ల నష్టం జరిగినట్లు ఏసీబీ అంచనా వేసినట్లు విశ్వసనీయ సమాచారం. శివబాలకృష్ణ, కృష్ణకుమార్ కలిసే ఈ అక్రమాలకు పాల్పడ్డట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు.

విదేశాల్లో కృష్ణకుమార్

హెచ్‌ఎండీఏలో మాజీ డైరెక్టర్‌గా శివబాలకృష్ణ ఏసీబీకి చిక్కడంతోనే ముందస్తుగా కృష్ణకుమార్ అమెరికాకు వెళ్లిపోయినట్టు తెలిసింది. ఎలాగైనా తనపేరు బయటికి వస్తుందనే భయం తో విదేశాల్లోనే తలదాచుకున్నట్టు సమాచారం. బడా బిల్డర్ల ప్రాజెక్టులో టీడీఆర్ వాల్యూ భారీగా తగ్గించి బిల్డర్లకు లబ్ధి చేకూర్చిన వారిలో కృష్ణకుమార్‌తో పాటు మరో ఇద్దరు టౌన్‌ప్లానింగ్ అధికారులు ఉన్నట్టు ఏసీబీ గుర్తించింది. వీరంతా కలిసి ఇబ్బడిముబ్బిడిగా బిల్డింగులకు అనుమతులు ఇచ్చారని సమాచారం. దీంతో ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వాటిల్లినట్టు అధికారులు గుర్తించారు. అయితే, గతంలోనే కృష్ణకుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఇప్పుడు వేల కోట్ల వ్యవహారం బయటికి పొక్కడంతో కృష్ణకుమార్‌ను హైదరాబాద్‌కు రప్పించేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది.

# పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలివ్వాలి

### సీఐటీయూ నేతల డిమాండ్



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో పనిచేసే 52వేల మంది కార్మికులకు ఏడు నెలలుగా బకాయి పడ్డ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం హిమాయత్‌నగర్‌లోని తెలంగాణ కమిషనర్ పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి కల్పన కార్యాలయం ముందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ధర్నా అనంతరం సీఐటీయూ, యూనియన్ నేతలు డిప్యూటీ కమిషనర్ రామారావుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు, ప్రధానకార్యదర్శి చాగంటి వెంకటయ్య, నాయకులు గణపతిరెడ్డి, సుధాకర్, యాదమ్మ, వినోద్ కుమార్, మహేశ్,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినులకు ఎస్సై భరోసా

### ఉన్నత చదువుల వరకు ఖర్చులు భరిస్తానని హామీ



చర్ల: వారిద్దరూ అభాగ్యులు.. ఒక బాలిక చిన్నవయస్సులోనే తల్లిని పోగొట్టుకుంటే.. మరో బాలిక తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయింది. సమీప బంధువులు చొరవతో ఇద్దరు బాలికలు ఒక దగ్గర చదువుకుం టున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై వారిని చదివించేందుకు ముందుకు వచ్చారు. వివరాలు ఇలా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం దానవాయిపేటకు చెందిన వేల్పుల శిరీష తల్లి కొన్నేండ్ల క్రితం కాలం చేసింది. ఆమె అలనా పాలనా చూసే వారులేక తండ్రి నారాయణ చర్ల కేజీబీవీలో చేర్పించాడు. శిరీష ప్రస్తుతం పదోతరగతి చదువుతున్నది. అలాగే బోదనూరుకు చెందిన మడకం అనిత తల్లిదండ్రులిద్దరూ కొన్నేండ్ల క్రితం కాలం చేశారు. ఆమె బాగోగులు చూసే వారు లేకపోవడంతో మేనమామ అనితను చర్ల కేజీబీవీలో చేర్పించాడు. ప్రస్తుతం అనిత తొమ్మిదో తరగతి చదువుతున్నది. ఇటీవల సత్యమార్గ్ అనే స్వచ్ఛంద సంస్థ కేజీబీవీ విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ సమకూర్చింది.ముఖ్యఅతిథిగా హాజరైన చర్ల ఎస్సై టీవీఎస్ సూరి వారికి స్టడీ మెటీరియల్ అందించారు. ఈ క్రమంలో ఎస్సై, కేజీబీవీ ఎస్వో సరోజ మాట్లాడుకుంటుండగా శిరీష, అనిత ప్రస్తావన వచ్చింది. వారిద్దరి పరిస్థితిని తెలుసుకున్న ఎస్సై వెంటనే స్పందించారు. బాలికలిద్దరిని తన సొంత ఖర్చులతో చదివిస్తానని ముందుకు వచ్చారు.

# అభిమానుల ఆశలపై నీళ్లు..
# స్టేడియంలోకి ఇవేవీ తీసుకెళ్లొద్దట..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ పదిహేడో సీజన్ మరికొన్ని గంటల్లో షురూ కానుంది. ఆరంభ పోరు కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్న అభిమానుల ఆశలపై చెపాక్ స్టేడియం నిర్వాహకులు నీళ్లు చల్లారు. స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు సిద్ధమవుతున్న ఫ్యాన్స్‌పై భారీ ఆంక్షలు విధించారు. కారు పార్కింగ్‌కు స్థలం లేదని తేల్చి చెప్పడమే కాకుండా.. స్టేడియానికి వచ్చేందుకు ప్రజా రవాణాను ఆశ్రయించాలని సూచించారు.

బస్సులు లేదంటే బైక్‌లపై స్టేడియానికి చేరుకోవాలని ఆర్సీబీ, సీఎస్కే అభిమానులను కోరారు. అంతేకాదు హెడ్‌ఫోన్స్, బ్యాక్‌ప్యాక్స్‌తో పాటు బాటిళ్లు వంటి పలు వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిషేధిత వస్తువుల జాబితాలో ఏమేం ఉన్నాయంటే..?

ఇవి తీసుకెళ్లొద్దు..

హెల్మెట్, ఆల్కహాల్, క్యాన్లు, పవర్ బ్యాంక్స్, బాటిళ్లు, టిఫిన్లు, గొడుగులు, కుర్చీలు, స్టూళ్లు, పటాకులు, పర్ఫ్యూమ్, బెలూన్స్, పెన్నులు, పెన్సిళు ,, స్లేట్ బోర్డు, రేడియో, బ్యాక్‌ప్యాక్స్, హెడ్‌ఫోన్స్, ల్యాప్‌టాప్, పెంపుడు జంతువులు, సిరంజీలు, పదునైన వస్తువులు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టేడియంలోకి వీటిని అనుతించమని చెపాక్ స్టేడియం ప్రకటన విడుదల చేసింది. అసలే నీటి కరువుతో అల్లాడుతున్న అభిమానులు ఐపీఎల్‌తో



రిలాక్స్ అవుదామనుకున్నారు. కానీ, చెపాక్ స్టేడియం నిర్వాహకులు పలు వస్తువులపై నిషేధం విధించడంతో వాళ్ల ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది.

విజయోత్సాహం ఎవరిదో..?

ఐపీఎల్ ఆరంభ పోరులో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు టోర్నీ అమీతుమీ తేల్చుకోనున్నాయి. చెపాక్ స్టేడియంలో రాత్రి 800 గంటలకు మ్యాజ్ జరుగనుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథిగా తొలి మ్యాచ్ ఆడనుండగా.. విజయంతో టోర్నీని ఆరంభించాలని ఆర్సీబీ భావిస్తోంది.

# పొట్టి క్రికెట్‌లో విరాటపర్వం.. టీమిండియా నుంచి ఒకేఒక్కడు

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ మరో మైలురాయిని అధిగమించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో పరుగుల వీరుడిగా రికార్డులు నెలకొల్పిన విరాట్.. టీ20ల్లో చరిత్ర సృష్టించాడు. పొట్టి ఫార్మాట్‌లో 12 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభ పోరులో చెన్నై సూపర్ కింగ్స్‌పై కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. తద్వారా టీ20 క్రికెట్‌లో ఈ ఘనతకు చేరువైన తొలి భారత క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రపుటల్లోకెక్కాడు. అతడు 360 ఇన్నింగ్స్‌లోనే 12 వేల పరుగులు సాధించడం విశేషం. ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభ పోరుకు ముందు కోహ్లీ ఖాతాలో11,994 పరుగులు ఉన్నాయి. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌పై అతడు మరో ఆరు పరుగులు చేసిన రన్ మెషీన్ 12 వేల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు. ప్రస్తుతానికి టీ20ల్లో అత్యధిక పరుగుల వీరుల జాబితాలో విరాట్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. అంతేకాదు చెన్నైపై వెయ్యి పరుగులు పూర్తి చేసుకున్నాడు. గత సీజన్‌లో విరాట్ ఢిల్లీ క్యాపిటల్స్‌పై కూడా 1,000 పరుగులు బాదాడు. వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్ 14,562



పరుగులతో టాప్‌లో ఉండగా.. పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్(12,993) రెండో స్థానంలో నిలిచాడు. కరీబియన్ మాజీ క్రికెటర్ కీరన్ పోలార్డ్ 12,430 రన్స్‌తో మూడో స్థానం దక్కించుకున్నాడు. వీళ్లలో గేల్, పోలార్డ్‌లు ఆటకు వీడ్కోలు పలికారు. దాంతో, షోయబ్, కోహ్లీల మధ్య ఆధిపత్య పోరు నడిచే అవకాశం ఉంది.

# ఆరంభం అదుర్స్.. ఆర్సీబీపై చెన్నై ఘన విజయం

### ముస్తాఫిజుర్ విజృంభణ
### రాణించిన రచిన్, దూబే



చెన్నై: ఐపీఎల్–17వ సీజన్‌ను చెన్నై తమదైన రీతిలో షురూ చేసింది. శుక్రవారం జరిగిన సౌత్ డెర్బీ పోరులో చెన్నై 6 వికెట్ల తేడాతో ఆర్సీబీపై అద్భుత విజయం సాధించింది. తొలుత ఆర్సీబీ నిర్ణీత ఓవర్లలో 173/ 6 స్కోరు చేసింది. ముస్తాఫిజుర్(4/29) ధాటికి 78 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన ఆర్సీబీ..అనూజ్ రావత్(48), కార్తీక్(38 నాటౌట్) రాణించడంతో గౌరవప్రదమైన స్కోరు అందుకుంది. పటిదార్(0), మ్యాక్స్‌వెల్(0)సున్నాలు చుట్టారు. లక్ష్యఛేదనలో చెన్నై 4 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. శివమ్ దూబే (34 నాటౌట్) రచిన్ రవీంద్ర (37), జడేజా (25 నాటౌట్), సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నారు. ఐపీఎల్ తొలి మ్యాచ్‌లోనే రచిన్ మంచి పరిణతి కనబరిచాడు. గ్రీన్ (2/27) రెండు వికెట్లు పడగొట్టాడు. ముస్తాఫిజుర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. శనివారం లీగ్‌లో డబుల్ హెడర్ జరుగనుంది.

ముస్తాఫిజుర్ ఆన్ ఫైర్: టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బెంగళూరుకు మెరుగైన శుభారంభం లభించింది. చాహర్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్ ఐదో బంతిని ఫోర్‌గా మలిచి కెప్టెన్ డుప్లెసిస్ పరుగుల ఖాతా తెరిచాడు. వ్యక్తిగత కారణాలతో దాదాపు రెండు నెలల పాటు ఆటకు దూరంగా ఉన్న కోహ్లీ అంతగా ఆకట్టుకోలేకపోయాడు. మరో ఎండ్‌లో డుప్లెసిస్ దూకుడు ప్రదర్శిస్తూ చాహర్ వేసిన మూడో ఓవర్లో నాలుగు బౌండరీలతో 17 పరుగులు తన ఖాతాలో వేసుకున్నాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన బంగ్లా స్వింగ్‌స్టర్ ముస్తాఫిజుర్ రెహమన్..ఆర్సీబీ వికెట్ల పతనానికి తెరతీశాడు. భారీ షాట్‌కు ప్రయత్నించిన డుప్లెసిస్..డీప్ పాయింట్‌లో రచిన్ రవీంద్ర క్యాచ్‌తో తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో మొదటి వికెట్‌కు 41 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది.

రెండు బంతుల తేడాతో రజత్ పాటిదార్(0) ధోనీకి క్యాచ్ ఇస్తూ రెండో వికెట్‌గా పెవిలియన్ చేరాడు. మరుసటి ఓవర్‌లోనే హార్డ్ హిట్టర్ మ్యాక్స్‌వెల్(0)ను చాహర్ మూడో వికెట్‌గా పంపాడు. దీంతో పవర్ ప్లే ముగిసే సరికి మూడు వికెట్ల నష్టానికి 42 పరుగులు చేసింది. ఇదే అదనుగా కొత్త కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఒత్తిడి పెంచడంతో ఆర్సీబీకి పరుగుల రాక మందగించింది. ఈ క్రమంలో ఓవరాల్‌గా టీ20ల్లో 12000 మార్క్ అందుకున్న కోహ్లీ అంతగా ప్రభావం చూపించలేకపోయాడు. మరోమారు బౌలింగ్‌కు వచ్చిన ముస్తాఫిజుర్..ఈసారి బంతి తేడాతో కోహ్లీ(21), కామెరూన్ గ్రీన్(18) ఔట్ చేసి ఆర్సీబీని పీకల్లోతు కష్టాల్లో పడేశాడు. రహానే రిలే క్యాచ్‌తో కోహ్లీ ఔటైతే..గ్రీన్ క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. మొత్తంగా చెన్నైకి ఆడుతున్న తొలి మ్యాచ్‌లోనే ముస్తాఫిజుర్ తనదైన మార్క్ చూపెట్టాడు.

ఆదుకున్న రావత్, కార్తీక్: 78 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయి స్వల్ప స్కోరుకే పరిమితమవుతుందనుకున్న ఆర్సీబీని అనూజ్ రావత్, దినేశ్ కార్తీక్ ఆదుకున్నారు. ఈ ఇద్దరు కలిసి మొదట్లో సింగిల్స్‌తో స్ట్రైక్ రొటేట్ చేస్తూ కుదురుకున్నాక బౌలర్లపై విరుచుకుపడ్డారు. తుషార్ దేశ్‌పాండే 18వ ఓవర్లో కార్తీక్ సిక్స్, రావత్ రెండు సిక్స్‌లు, ఫోర్‌తో 25 పరుగులు దక్కించుకున్నారు. ఇలా వీరిద్దరు వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డుకు కీలక పరుగులు జోడించారు. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి పరుగు తీయబోయిన రావత్ రనౌట్‌గా వెను దిరిగాడు. దీంతో ఆరో వికెట్‌కు 95 పరుగుల కీలక భాగస్వామ్యానికి తెరపడింది. చెన్నైపై ఆరో వికెట్‌కు ఆర్సీబీకి ఇదే అత్యుత్తమం.

చెన్నై ఛేదన: బెంగళూరు నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యఛేదనను చెన్నై తమదైన శైలిలో మొదలుపెట్టింది. సిరాజ్ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతినే రుతురాజ్ ఫోర్ కొట్టి తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో రచిన్ రవీంద్ర కూడా బ్యాటు ఝులిపించడంతో చెన్నైకి పరుగుల రాక సులువైంది. యశ్ దయాల్ నాలుగో ఓవర్లో రెండు ఫోర్లతో దూకుడుమీద కనిపించిన గైక్వాడ్..గ్రీన్‌కు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. మరో ఎండ్‌లో రచిన్ తనదైన జోరు కొనసాగించడంతో పవర్‌ప్లే ముగిసే సరికి చెన్నై 62/1 స్కోరు చేసింది. ఆ మరుసటి ఓవర్‌లోనే సూపర్ సిక్స్‌తో ఇన్నింగ్స్ గేర్ మార్చిన రచిన్ (37) కర్ణ్‌శర్మ బౌలింగ్‌లో రెండో వికెట్‌గా ఔటయ్యాడు. అయినా వెనుకకు తగ్గని చెన్నై..దూబే, జడేజా బ్యాటింగ్‌తో గెలుపు లాంఛనాన్ని పూర్తి చేసింది.

# ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఇద్దరు..
# ఢీ కొడితే భూకంపమే..

మూడవ గేమ్ హై–వోల్టేజ్ ఎన్‌కౌంటర్‌గా మారనుంది. ముందుగా ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాళ్లైన కోల్‌కతా నైట్ రైడర్స్ ) మిచెల్ స్టార్క్, సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఫోకస్‌లో ఉంటారు. గత సీజన్లలో ఈ ఇద్దరు ఆటగాళ్లకు అంత మంచి రికార్డులు లేదు. కానీ శ్రేయాస్ అయ్యర్ తిరిగి రావడం, గౌతమ్ గంభీర్ మెంటార్‌గా ఉండడంతో కోల్‌కతాకు కొత్త ఊపిరి వచ్చినట్లు ఉంది. అలాగే, SRH ఇప్పుడు ఈ సీజన్‌లో డార్క్ హార్స్‌గా ఉండేలా కనిపిస్తోంది.

KKR తొలి మ్యాచ్‌లో అయ్యర్ తాను ఫిట్‌గా ఉన్నానని, ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని ధృవీకరించాడు. మునుపటి సీజన్‌లో KKRతరపున ఆడలేదు. సుదీర్ఘ విరామం తర్వాత స్టార్క్ తిరిగి రావడం చూడొచ్చు. అతను కొత్త బంతితో చెలరేగితే ప్రత్యర్థులకు కష్టమే. అలాగే, బిగ్ హిట్టర్లు రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్ బలమైన టాప్ ఆర్డర్‌ను ఫాలో చేసేందుకు సిద్ధమయ్యారు. కేకేఆర్ స్పిన్ ద్వయం సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి SRH బ్యాటర్‌లకు చుక్కలు చూపించేందుకు సిద్ధమయ్యారు.

పిచ్, వాతావరణం..

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ పిచ్‌లో ఎప్పుడూ తీవ్రమైన పోటీ కనిపిస్తుంది. ఇక్కడ బ్యాట్స్‌మెన్‌లు కూడా ఆరంభంలో ధాటిగా ఆడుతుంటారు. అలాగే, స్పిన్ బౌలర్లకు కూడా చాలా సాయం అందుతుంది. ఈడెన్ గార్డెన్స్‌లో సగటు స్కోరు దాదాపు 160లుగా నిలిచింది. వాతావరణం గురించి మాట్లాడితే, ఉష్ణోగ్రత 25 ళీ %జ% ఉంటుంది. మంచు తగ్గే అవకాశం ఉంది.

మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం..

మ్యాచ్ టాస్ భారత కాలమానం ప్రకారం రాత్రి 7:00 గంటలకు జరుగుతుంది. రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీన్ని స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. ఈమ్యాచ్‌ను జియో యాప్, వెబ్‌సైట్‌లో ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

చివరి నిమిషంలో కేకేఆర్‌లో చేరిన ఫిల్ సాల్ట్..

జాసన్ రాయ్ IPL 2024 నుంచి వైదొలగడంతో KKR ఇంగ్లాండ్ వికెట్ కీపర్–బ్యాటర్ ఫిల్ సాల్ట్‌ను తీసుకుంది. చివరి నిమిషంలో మార్పు చేసింది. రహ్మానుల్లా గుర్బాజ్ చివరిగా అత్యుత్తమ ఫాంలో లేనందున ఈ మార్పు KKR కి కలిసివచ్చే అవకాశం ఉంది. సాల్ట్ ప్లేయింగ్ XI లోకి అడుగుపెట్టినా ఆశ్చర్యం లేదు.

బలంగా కనిపిస్తున్నా.. లోపాలు వీడని హైదరాబాద్..

ట్రావిస్ హెడ్‌తో పాటు ఓపెనింగ్ స్థానం కోసం మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మలు పోటీ పడుతున్నారు. ఆ తర్వాత ఐడెన్ మార్క్‌రామ్,



హెన్రిచ్ క్లాసెన్ ఉన్నారు. కమిన్స్ మాత్రమే విదేశీ బౌలర్‌గా ఉన్నాడు. అంటే హైదరాబాద్ టీం ఆల్–రౌండర్ మార్కో జాన్‌సెన్‌ను వదిలివేయవలసి ఉంటుంది. లేదా మాజీ కెప్టెన్ మార్కమ్‌ను పక్కన పెడితే.. జాన్‌సెన్‌ను చేర్చుకునే అవకాశం ఉంటుంది.

గణాంకాలు..

కోల్‌కతా నైట్ రైడర్స్ , సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు ఒకదానితో ఒకటి తలపడినప్పుడు గణాంకాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. ఇప్పటి వరకు ఇరుజట్లు 25 గేమ్‌ల్లో తలపడ్డాయి. వీటిలో 16 మ్యాచ్‌ల్లో KKR గెలిచింది. చివరిసారి SRH ఈడెన్ గార్డెన్స్‌లో ఆడినప్పుడు, హ్యారీ బ్రూక్ తొలి IPL సెంచరీ, మార్క్‌రామ్ హాఫ్ సెంచరీతో హైదరాబాద్ టీం కేవలం 4 వికెట్లు కోల్పోయి 228 పరుగులు చేసింది. అయితే, నితీష్ రాణా, శార్దూల్ ఠాకూర్ అర్ధ సెంచరీలు చేసినప్పటికీ 23 పరుగుల తేడాతో హైదరాబాద్ మ్యాచ్‌ని గెలుచుకోవడంలో సహాయపడింది.

కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు: ఫిలిప్ సాల్ట్(కీపర్), వెంకటేష్ అయ్యర్, శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నితీష్ రాణా, ఆండ్రీ రస్సెల్, రింకూ సింగ్, రమణదీప్ సింగ్, సునీల్ నరైన్, మిచెల్ స్టార్క్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, మనీష్ పాండే, శ్రీకర్ భరత్, ముజీబ్ ఉర్ రహమాన్, అనుకుల్ రాయ్, రహ్మానుల్లా గుర్బాజ్, చేతన్ సకారియా, షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, వైభవ్ అరోరా, దుష్మంత చమీరా, అంగ్రిక్ష్ రఘువంశీ, సాకిబ్ హుస్సేన్, సుయాష్ శర్మ. సన్‌రైజర్స్ జట్టు: మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఐడెన్ మార్క్రామ్, హెన్రిచ్ క్లాసెన్(కీపర్), వాషింగ్టన్ సుందర్, అబ్దుల్ సమద్, పాట్ కమిన్స్(కెప్టెన్), భువనేశ్వర్ కుమార్, టి నటరాజన్, ఉమ్రాన్ మాలిక్, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, జయదేవ్ ఉనద్కత్, అన్మోల్‌ప్రీత్ సింగ్ , ఉపేంద్ర యాదవ్, మయాంక్ మార్కండే, ఝటవేద్ సుబ్రమణ్యన్, సన్వీర్ సింగ్, ఫజల్హాక్ ఫరూఖీ, మార్కో జాన్సెన్, షాబాజ్ అహ్మద్, ఆకాష్ మహరాజ్ సింగ్, నితీష్ రెడ్డి.

# 'ధోనికి ఆ విషయంలో సిగ్గెక్కువ'.. సచిన్ ఆసక్తికర వ్యాఖ్యలు..

మొదటి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగింది. ధోనీ, కోహ్లీ ఐపీఎల్ 2024 తొలి మ్యాచ్‌లో తలపడ్డారు. అయితే, మ్యాచ్‌కు ముందు సచిన్ టెండూల్కర్ ఐపీఎల్ మ్యాచ్ నిర్వాహకులతో మాట్లాడి ఎంఎస్ ధోని గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించాడు. ఐపీఎల్ మ్యాచ్ ప్రారంభానికి ముందు, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ జియో తో మాట్లాడాడు. ఈ సందర్భంగా ఎంఎస్ ధోనితో తన ప్రారంభ రోజులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ చాలా సిగ్గుపడేవాడు. భారత జట్టులోకి వచ్చిన తొలినాళ్లలో నాతో ఎక్కువగా మాట్లాడేవాడు కాదంటూ ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ధోనీ తన బోర్డింగ్ పాస్ ఇతర క్రికెటర్లకు ఇచ్చేవాడు. అందుకే నా పక్కన కూర్చోలేదంటూ సచిన్ తెలిపాడు. కొన్నాళ్ల తర్వాత సచిన్ టెండూల్కర్‌కు ఈ విషయం తెలిసిందంట. చాలా మంది ఆటగాళ్లు కూడా సచిన్‌తో చెప్పారంట. 'అతను (ధోని) మీ పక్కన సీటు పొందుతాడు. కానీ, ఇతర ఆటగాళ్లకు



బోర్డింగ్ పాస్‌లు ఇచ్చి, వేరేచోట కూర్చుంటాడు' అంటూ చెప్పారంట. దిగ్గజ భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి వైదొలగాలని ఎంఎస్ ధోని తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించాడు.

# సర్ఫరాజ్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన ఆనంద్ మహీంద్రా

ఇటీవలే ఇంగ్లండ్‌తో ముగిసిన టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన సర్ఫరాజ్ ఖాన్ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది. భారత ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా యజమాని ఆనంద్ మహీంద్రా శుక్రవారం నాడు సర్ఫరాజ్‌కు ఇచ్చిన హామీని నెరవేర్చారు.

ఆనంద్ మహీంద్రా తన తండ్రి నౌషాద్ ఖాన్, సోదరుడు ముషీర్ ఖాన్ సమక్షంలో మహీంద్రా శక్తివంతమైన SUV THAR ను సర్ఫరాజ్‌కు బహుమతిగా ఇచ్చారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంతకు ముందు కూడా ఆనంద్ మహీంద్రా చాలా మంది క్రికెట్ ఆటగాళ్లకు థార్‌ను బహుమతిగా ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 15న ఇంగ్లండ్‌తో జరిగిన రాజ్‌కోట్ టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో సర్ఫరాజ్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించాడు. అతని అరంగేట్రంలో తండ్రి నౌషాద్ ఖాన్, భార్య కూడా ఉన్నారు. కొడుకు అరంగేట్రంపై తండ్రి నౌషాద్ భావోద్వేగానికి గురయ్యాడు. సర్ఫరాజ్‌కు థార్‌ను బహుమతిగా ఇచ్చిన ఆనంద్ మహీంద్రా.. ఆనంద్ మహీంద్రా కూడా ఈ వీడియోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకున్నాడు. సర్ఫరాజ్ అరంగేట్రం జరిగిన మరుసటి రోజు ఫిబ్రవరి 16న అతను %శ%లో పోస్ట్ చేశాడు.




ఇందులో ధైర్యాన్ని కోల్పోవద్దు, కష్టపడి పనిచేయండి, ధైర్యం, సహనం అని మహీంద్రా రాసుకొచ్చారు. పిల్లల్లో స్ఫూర్తి నింపేందుకు తండ్రికి ఇంతకంటే మంచి గుణం ఏముంటుంది? స్ఫూర్తిదాయకమైన తల్లిదండ్రులుగా, నౌషాద్ ఖాన్ థార్‌ని బహుమతిగా స్వీకరిస్తే అది నా సంతోషం, గౌరవం అంటూ తెలిపాడు.

సర్ఫరాజ్ ఖాన్ ఇంగ్లాండ్‌తో మూడు టెస్టులు ఆడాడు. ఇందులో అతను 500 సగటుతో 200 పరుగులు చేశాడు. మొత్తం సిరీస్‌లో మూడు అర్ధ సెంచరీలు సాధించాడు.

# జంపా, మింజ్ స్థానాలు భర్తీ

న్యూఢిల్లీ : వ్యక్తిగత కారణాలతో ఐపీఎల్–17కు దూరమైన రాజస్థాన్ రాయల్స్ స్టార్ స్పిన్నర్ ఆడమ్ జంపా స్థానాన్ని ఫ్రాంచైజీ భర్తీ చేసింది.

అతడి స్థానంలో దేశవాళీలో ముంబై తరఫున ఆడే ఆఫ్ స్పిన్నర్ తనుష్ కొటియాన్‌ను ఎంపిక చేసింది. ఇటీవలే ముగిసిన ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీలో భాగంగా కొటియాన్.. సెమీస్, ఫైనల్స్‌లో బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌తోనూ మాయ చేసి ఆ జట్టు విజయాలలో కీలకపాత్ర పోషించాడు.

రూ. 20 లక్షల కనీస ధరతో అతడు రాజస్థాన్‌తో చేరాడు. మరోవైపు బైక్ ప్రమాదంతో తాజా ఎడిషన్‌కు దూరమైన జార?ండ్ గిరిజన తెగకు చెందిన కుర్రాడు, వేలంలో రూ. 3.6 కోట్లు దక్కించుకున్న రాబిన్ మింజ్ స్థానంలో గుజరాత్ టైటాన్స్.. కర్ణాటక ఆటగాడు బీఆర్ శరత్‌ను రూ. 20 లక్షల బేస్ ప్రైస్‌తో భర్తీ చేసింది.



# స్విస్ ఓపెన్ టోర్నీ.. క్వార్టర్స్‌లో కిడాంబి శ్రీకాంత్

బాసెల్ : స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత షట్లర్లు కిడాంబి శ్రీకాంత్, ప్రియాన్షు రజావత్, కిరణ్ జార్జిలు క్వార్టర్స్‌కు దూసుకెళ్లారు. పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్.. 21-16, 21-15 తేడాతో టాప్ సీడ్ లి జి జియా (మలేషియా)ను ఓడించాడు. గత కొంతకాలంగా తొలి రౌండ్‌లకే పరిమితమవుతున్న శ్రీకాంత్‌కు 16 మ్యాచ్‌ల తర్వాత ఇదే తొలి క్వార్టర్స్ కావడం గమనార్హం. మరోవైపు రజావత్ 21-14, 21-13 తేడాతో చైనాకు చెందిన లి లా జి ని ఓడించాడు. లక్ష్యసేన్‌తో పాటు పీవీ సింధు పోరాటం ప్రిక్వార్టర్స్‌లోనే ముగిసింది.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**